




# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 237 | తూర్పుగోదావరి జిల్లా | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 19 మే 2026 | పేజీలు : 12 | వెల : 2/-


### ఇంధన ధరల పెంపుపై

# నిరసన చేపట్టిన అంబటి


**రిక్షా తొక్కుతూ నిరసన వ్యక్తం చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు**
**దేశంలో ఏపీలోనే అత్యధిక ఇంధన ధరలు ఉన్నాయని విమర్శ**
**ప్రజల కష్టాలు వారికి పట్టడం లేదని ఆగ్రహం**



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ వైసీపీ గుంటూరులో నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసనలో అంబటి రాంబాబు స్వయంగా రిక్షా తొక్కుతూ వినూత్న రీతిలో తన నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. దేశంలోని ఇతర అన్ని రాష్ట్రాలతో పోలిస్తే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోనే ఇంధన ధరలు అత్యంత ఎక్కువగా ఉన్నాయని మిగతా .. 2లో..

### పాక్ ప్రధానిగా ఇమ్రాన్ తొలగింపు వెనుక

# అమెరికా హస్తం



**విశ్వం వాయిస్ న్యూస్ :** పాక్ ప్రధాని పదవి నుంచి ఇమ్రాన్ ఖాన్‌ను తొలగించడం వెనుక అమెరికా హస్తం ఉందని వెల్లడించే రహస్య దౌత్య సమాచారం తాజాగా లీక్ అయ్యింది. దీనికి సంబంధించిన అసలు పత్రాన్ని ఇన్వెస్టిగేటివ్ పత్రిక డ్రాప్ సైట్ ప్రచురించింది. ఇందులో వెల్లడించిన వివరాల ప్రకారం.. 2022, ఏప్రిల్‌లో ఇమ్రాన్‌ఖాన్‌కు మిగతా .. 2లో..

### సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే

# ప్రభుత్వ ధ్యేయం

- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టీకరణ
- 40 వేల మందితో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్..
- సీఎంతో మాట్లాడడంపై ఉద్యోగుల హర్షం
- అవినీతి రహిత పారదర్శక పాలన అందించాలని అధికారులకు ఆదేశం
- ప్రజల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచన
- వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని దిశానిర్దేశం



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఒకే బృందంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సోమవారం అమరావతిలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సుమారు 40 వేల మంది ఉద్యోగులు ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొనగా, ప్రభుత్వ ప్రాధాన్యతలను, పనితీరును సీఎం వారికి వివరించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి ఉద్యోగులు నేరుగా ముఖ్యమంత్రితో మాట్లాడే అవకాశం కల్పించారు. కాకినాడ జిల్లాకు చెందిన ఓ ఉద్యోగి గృహ నిర్మాణ పథకంపై కొన్ని విలువైన సూచనలు చేయగా, సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. "మీరు మంచి సూచన చేశారు, తప్పకుండా అమలు చేస్తాం" అని ఆ ఉద్యోగికి హామీ ఇచ్చారు. సీఎంతో మాట్లాడే అవకాశం లభించడంపై పలువురు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సేవలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ ఆధారంగా సంతృప్తికర సేవలు అందించడంలో నెల్లూరు, తూర్పుగోదావరి, పల్నాడు జిల్లాల కలెక్టర్లు తొలి మూడు స్థానాల్లో నిలిచారని సీఎం అభినందించారు. "విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడుతున్నాం. అందరి సమష్టి కృషితోనే మనకు 'బెస్ట్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు దక్కింది. ప్రభుత్వ యంత్రాంగంలోని ప్రతీ ఒక్కరి సహకారంతో వ్యవస్థలు మెరుగుపడ్డాయి" అని చంద్రబాబు అన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా మిగతా .. 2లో..

### అమెరికా మినహాయింపులు లేకున్నా..

## రష్యా నుంచి భారత్

# చమురు కొనుగోళ్లు



**విశ్వం వాయిస్ న్యూస్ :** దేశీయ ఇంధన అవసరాలు, ప్రయోజనాలకు అనుగుణంగానే ముడి చమురు దిగుమతులు ఉంటాయని కేంద్ర ప్రభుత్వం పునరుద్ఘాటించింది. అమెరికా ఆంక్షల సడలింపు ఉన్నా, లేకపోయినా రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగుతాయని స్పష్టం చేసింది. రష్యా పెట్రోలియం ఉత్పత్తులపై అమెరికా ఆంక్షల మినహాయింపు గడువు ముగిసిన నేపథ్యంలో కేంద్రం దీనిపై తాజాగా స్పందించింది. "రష్యా చమురుపై అమెరికా ఆంక్షలు అమల్లో ఉన్నప్పుడు కూడా భారత్ అక్కడి నుంచి కొనుగోలు చేసింది. ఆంక్షలను సడలించినప్పుడూ మిగతా .. 2లో..

### 'బాదుడే బాదుడు'కు

# బ్రాండ్ అంబాసిడర్ గొడ్డలి పార్టీ

- ఇంధన ధరల పెంపుపై వైసీపీ ఆందోళనలు రాజకీయ నాటకమని విమర్శలు
- తమ హయాంలో రూ.41 పెంచిన వైసీపీ ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదమని వ్యాఖ్యలు
- ప్రస్తుత ధరల పెరుగుదలకు అంతర్జాతీయ పరిస్థితులే కారణమని స్పష్టం
- ప్రజలపై భారం మోపిన జగన్ ఇంటి ముందు ధర్నా చేయాలని వైసీపీకి హితవు : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కూన రవికుమార్

**విశ్వం వాయిస్ న్యూస్ :** 'బాదుడే బాదుడు' కార్యక్రమానికి అసలైన బ్రాండ్ అంబాసిడర్ గొడ్డలి పార్టీ అయిన వైసీపీనేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కూన రవికుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై వైసీపీ చేస్తున్న ఆందోళనలు ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ నాటకమని ఆయన ఆరోపించారు. సోమవారం నాడు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత



ప్రభుత్వ హయాంలో జరిగిన ధరల పెంపును ప్రస్తావిస్తూ వైసీపీపై విరుచుకుపడ్డారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడం, డాలర్ మారకం విలువ, ఇరాన్, ఇజ్రాయిల్-అమెరికా మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం వంటి కారణాలతోనే ఇంధన ధరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయని కూన రవికుమార్ వివరించారు. ఈ వాస్తవాలను దాచిపెట్టి, కూటమి ప్రభుత్వంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆయన మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు వైసీపీ పాలనలోనే ప్రజలపై పెట్రో భారాలు మోపారని ఆయన ఆరోపించారు. ఆ ఐదేళ్లలో పెట్రోల్, డీజిల్ ధరలు ఏకంగా రూ.41 పెరిగాయని మిగతా .. 2లో..

### ప్రధాని మోదీకి స్వీడన్

# అత్యున్నత పురస్కారం

**మోదీకి హృదయపూర్వక అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు**
**ప్రపంచ నాయకులకు ఇచ్చే 'రాయల్ ఆర్డర్ ఆఫ్ ది పోలార్ స్టార్' గౌరవం**
**ఇది ప్రధాని మోదీ అందుకున్న 31వ అంతర్జాతీయ పురస్కారం**



**విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని అందుకున్నారు. ప్రపంచ నాయకులకు స్వీడన్ అందించే అత్యున్నత పురస్కారం 'రాయల్ ఆర్డర్ ఆఫ్ ది పోలార్ స్టార్ కమాండర్ గ్రాండ్ క్రాస్' ఆయనకు లభించింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోదీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రధాని మోదీ అద్భుతమైన నాయకత్వ పటిమకు ఈ పురస్కారం ఒక నిదర్శనమని చంద్రబాబు కొనియాడారు. అంతర్జాతీయంగా భారత భాగస్వామ్యాలను, ప్రపంచ దేశాలతో సహకారాన్ని బలోపేతం చేయడానికి మోదీ నిరంతరం చేస్తున్న కృషిని ఈ అవార్డు ప్రతిబింబిస్తోందని ఆయన పేర్కొన్నారు. విశేషమేమిటంటే, ఇది ప్రధాని నరేంద్ర మోదీ తన రాజకీయ మిగతా .. 2లో..

# తిరుపతి స్పెషల్ సబ్ జైల్లో అనిత ఆకస్మిక తనిఖీలు



**ఖైదీలకు కల్పిస్తున్న వసతులు, భద్రత గురించి తెలుసుకున్న అనిత**
**జైళ్లు అనేవి కేవలం శిక్షా కేంద్రాలు మాత్రమే కాదని వ్యాఖ్య**
**జైళ్ల శాఖలో త్వరలోనే పూర్తి స్థాయి ప్రక్షాళన చేపడతామని వెల్లడి**

**విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత ఈ ఉదయం తిరుపతిలోని స్పెషల్ సబ్ జైల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా జైలులో ఖైదీలకు కల్పిస్తున్న వసతులు, భద్రతా ప్రమాణాల గురించి ఆమె అధికారులను మిగతా .. 2లో..

### కేరళంలో కొలువుతీరిన

# కొత్త ప్రభుత్వానికి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు



**కేరళం సీఎంగా సతీశన్ ప్రమాణ స్వీకారం- కేబినెట్ లో కొలువుతీరిన పలువురు మంత్రులు**
**నూతన నాయకత్వంలో రాష్ట్రం సరికొత్త అభివృద్ధిని సాధించాలన్న పవన్**

**విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కేరళ నూతన ప్రభుత్వానికి సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కేరళ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వీడీ సతీశన్‌కు, అలాగే ఆయనతో పాటు మంత్రివర్గంలో మిగతా .. 2లో..

### సౌదీకి 8 వేల

# పాక్ బలగాలు



**విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్.. సౌదీ అరేబియాకు 8వేల మంది సైనికులను పంపింది. 16 యుద్ధ విమానాలతో కూడిన స్క్వాడ్రన్, వాయు రక్షణ వ్యవస్థను ఏప్రిల్‌లోనే సౌదీకి తరలించినట్లు పాక్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఫైటర్ జెట్ల స్క్వాడ్రన్‌లో అధికభాగం చైనాతో తయారు చేసిన జేఎఫ్-17 యుద్ధ విమానాలే ఉన్నాయి. పాక్ బలగాలను సౌదీ సరిహద్దుల్లో మోహరించనున్నట్లు తెలుస్తోంది. ఇరు దేశాల మధ్య రక్షణ ఒప్పందంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు మిగతా .. 2లో..

### పునాదుల దశలోనే అద్దాలకు

# రూ. 2,500 కోట్లు కేటాయించారు

**వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని**



**విశ్వం వాయిస్ న్యూస్ :** అమరావతి కోసం భూములిచ్చిన రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని నిలదీశారు. ఈరోజు తాడేపల్లిలో మీడియాతో మాట్లాడిన ఆయన, కూటమి ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. అమరావతిలో సచివాలయం ఇంకా పునాదుల దశలోనే ఉన్నా, అప్పుడే అద్దాల కోసం రూ. 2,500 కోట్లు మిగతా .. 2లో..

### న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో

# ఏపీని నమ్మకమైన భాగస్వామిగా నిలుపుతాం


**ఢిల్లీలో 'యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా" సదస్సు - హాజరైన ఏపీ మంత్రి నారా లోకేష్**
**పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం**
**విశాఖను ఏఐ, డేటా సెంటర్ల హబ్‌గా అభివృద్ధి చేసే ప్రణాళిక - డేటా సెంటర్ల చుట్టూ పూర్తిస్థాయి తయారీ ఎకోసిస్టమ్ నిర్మాణం**
**అమెరికా-భారత్ అణుశక్తి సహకారంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందన్న లోకేష్**



**విశ్వం వాయిస్ న్యూస్ :** భవిష్యత్ అణు ఇంధన (న్యూక్లియర్ ఎనర్జీ) ఆర్థిక వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్‌ను నమ్మకమైన ప్రపంచ భాగస్వామిగా నిలబెట్టడమే తమ ధ్యేయమని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ప్రపంచ న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశలోకి ప్రవేశిస్తున్న తరుణంలో ఇది అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. న్యూఢిల్లీలో న్యూక్లియర్ ఎనర్జీ ఇనిస్టిట్యూట్ (ఎన్ఈఐ), యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం (యూఎస్ఐఎస్ పీఎఫ్) సంయుక్తంగా మిగతా .. 2లో..

### ఏపీలో 'ఎస్ఐఆర్'.. అలర్ట్‌గా ఉండాలంటూ

# పార్టీ శ్రేణులకు సజ్జల ఆదేశం



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం నేపథ్యంలో వైసీపీ తన క్యాడర్‌ను ఈ కార్యక్రమం కోసం సిద్ధం చేస్తోంది. పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంటరీ పరిశీలకులతో నిర్వహించిన కీలక సమావేశంలో వైసీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

### సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే

# ప్రభుత్వ ధ్యేయం

పది సూత్రాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గడిచిన 23 నెలల్లో రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని, తద్వారా 24 లక్షల ఉద్యోగాలకు అవకాశాలు వచ్చాయని వివరించారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, ఆమ్కా (ఏఎంసీఏ) వంటి కీలక ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయని, త్వరలోనే బీపీసీఎల్ వంటి మరో భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. ఆమ్కా ప్రాజెక్టుతో పుట్టపర్తి–బెంగళూరు మధ్య ఏరో స్పేస్ సిటీగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆర్థికేతర సమస్యలను 100 శాతం పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. "ప్రభుత్వ పాలనలో వేగం పెరగాలి. ఆమ్కా ప్రాజెక్టుకు కేవలం 36 రోజుల్లోనే అనుమతులు ఇచ్చి శంకుస్థాపన చేశాం. ఈ వేగం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పాలనలో ఎక్కడా అవినీతి కనిపించకూడదు, పూర్తి పారదర్శకతతో పనిచేయాలి. ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగేలా మన పనితీరే బ్రాండ్‌గా మారాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, చిన్న సమస్య అయినా వెంటనే స్పందించి పరిష్కరించాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

### ఇంధన ధరల పెంపుపై

# నిరసన చేపట్టిన అంబటి

ఆయన ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు చెప్పిన 'సంపద సృష్టి', 'సుపరిపాలన' అంటే ఇదేనా అంటూ నిలదీశారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్ర పన్నులను తగ్గించి పెట్రోల్, డీజిల్ ధరలను అదుపు చేస్తామని హామీలు గుప్పించిన నారా లోకేష్, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తకుండా ప్రజలను నట్టేట ముంచారని అంబటి రాంబాబు మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వానికి కేవలం కమీషన్లు వచ్చే పనులపైనే శ్రద్ధ ఉందని, ప్రజల కష్టాలు వారికి పట్టడం లేదని ఆరోపించారు. అధికారంలోకి రాకముందు ప్రజలకు చెప్పిన మాటలకు, ఇప్పుడు చేస్తున్న పనులకు ఎక్కడా పొంతన లేదని విమర్శించారు. ఒకవైపు ఇంధన ధరల భారంతో సామాన్యుడు నలిగిపోతుంటే, మరోవైపు ఆర్టీసీ, మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని దుయ్యబట్టారు. తక్షణమే పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించకపోతే వైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని కేవలం వైసీపీ నేతలపైనే కాకుండా, టీడీపీతో కలిసి ఉన్న జనసేన పార్టీ నేతలపై కూడా అమలు చేస్తున్నారని ఆరోపించారు. ముట్లూరులో జరిగిన ఘర్షణల నేపథ్యంలో జనసేన కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టారని, అదే సమయంలో టీడీపీకి చెందిన కల్యాణ చక్రవర్తిపై ఉన్న కేసులను మాత్రం ప్రభుత్వం దొడ్డిదారిన మాఫీ చేస్తోందని వివరించారు. తన కార్యకర్తల ఆత్మగౌరవాన్ని కాపాడతానని ప్రగల్భాలు పలికే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, తన సొంత పార్టీ వారికి అన్యాయం జరుగుతున్నా ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. తమను గెలిపించిన సొంత ఓటర్లు, కార్యకర్తలపైనే అధికార మదంతో కేసులు పెడుతూ వేధిస్తున్నారని మండిపడ్డారు. దక్షిణ భారతదేశంలో జనాభా సమతుల్యత కోసం ఎక్కువ మంది పిల్లలను కనాలని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై స్పందిస్తూ.. అసలు అలాంటి విషయాల గురించి మాట్లాడే నైతిక హక్కు ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేదంటూ అంబటి రాంబాబు తీవ్రంగా విమర్శించారు.

### పాక్ ప్రధానిగా ఇమ్రాన్ తొలగింపు వెనుక

# అమెరికా హస్తం

వ్యతిరేకంగా పాకిస్థాన్ అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. అంతకుముందు అమెరికాలోని పాకిస్థాన్ రాయబారి అసద్ మజీద్ ఖాన్‌తో అమెరికా హోంశాఖలోని దక్షిణ– మధ్య ఆసియా వ్యవహారాల సహాయ కార్యదర్శి డోనాల్డ్ లూ సమావేశమయ్యారు. అందులో వారు ఇమ్రాన్‌ను పదవి నుంచి తొలగించి జైల్లో పెట్టాలని.. అప్పుడే అమెరికా–పాక్ బంధం మరింత బలపడుతుందని చర్చించుకొన్నట్లు తెలుస్తోంది. అనంతరం ఇమ్రాన్ ఖాన్ ప్రధాని పదవి నుంచి వైదొలగడంతో షెహబాజ్ షరీఫ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధం విషయంలో ఇమ్రాన్‌ఖాన్ తటస్థ వైఖరి కారణంగానే ఆయన్ను ప్రధాని పదవి నుంచి తప్పించాలని అమెరికా నిర్ణయించినట్లు పాకిస్థాన్‌లో లీకైన దౌత్య సమాచారం వెల్లడించింది. పాక్ రాయబారి, అమెరికా ప్రభుత్వాధికారుల మధ్య భేటీకి ముందు.. ఇమ్రాన్ ఖాన్ పాకిస్థాన్‌లో భారీ ర్యాలీ చేపట్టారు. తనను పదవి నుంచి తొలగించడానికి స్థానిక పార్టీలు, అధికారులతో కలిసి అమెరికా కుట్ర పన్నుతోందని ఆరోపించారు. కాగా ఆయన వ్యాఖ్యలను పాక్ ప్రభుత్వం, అమెరికా ఖండించాయి. అనంతరం తోషాఖానా కేసులో ఆయనకు జైలు శిక్ష పడింది. నాటినుంచి ఇమ్రాన్ జైల్లోనే ఉన్నారు.

### అమెరికా మినహాయింపులు లేకున్నా..

# రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లు

మాస్కో నుంచి చమురు దిగమతి చేసుకున్నాం. ఇప్పుడు కూడా ఆ కొనుగోళ్లు కొనసాగుతాయి. చమురు ఏ దేశం నుంచి కొనాలనేది పూర్తిగా మన వాణిజ్య ప్రయోజనాలపైనే ఆధారపడి ఉంటుంది. అందువల్ల అమెరికా ఆంక్షల సడలింపు ఉన్నా.. లేకపోయినా మనకు ఇంధన సరఫరాపై ఎలాంటి ప్రభావం పడదు'' అని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ సోమవారం వెల్లడించారు. అలాగే, దేశంలో ముడిచమురు కొరత లేదని ఆమె స్పష్టం చేశారు. ఇరాన్ తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగిన వేళ.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు భారత్ సహా ప్రపంచ దేశాలకు అనుమతిస్తూ అమెరికా ఆంక్షలు సడలించిన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పటికే సముద్రంలో ఉన్న రష్యా చమురు నౌకల నుంచి మాత్రమే ఈ కొనుగోళ్లు జరపాలని గతంలో వెల్లడించింది. ఆ గడువు మే 17తో ముగిసిన నేపథ్యంలో.. దేశంలో చమురు కొరతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తాజాగా స్పష్టతనిచ్చింది. మే నెలలో ఇప్పటివరకు రష్యా నుంచి భారత్ సగటున రోజుకు 23 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకున్నట్లు కెప్లెర్ డేటా పేర్కొంది.

# సౌదీకి 8 వేల పాక్ బలగాలు

పేర్కొన్నారు. భవిష్యత్తులో సౌదీ అరేబియాపై ఇరాన్ మళ్లీ దాడులకు దిగితే వాటిని ఎదుర్కొనేందుకు వీలుగా తమ సైన్యాన్ని పంపుతున్నట్లు పాక్ అధికారులు వెల్లడించారు. అమెరికా–ఇరాన్ యుద్ధంలో పాక్ ప్రధాన మధ్యవర్తిగా వ్యవహరిస్తోంది. ఓ వైపు యుద్ధాన్ని ఆపడానికి చర్చలు నిర్వహిస్తూనే మరోవైపు, మిత్ర దేశానికి సైన్యాన్ని పంపించడం గమనార్హం.

**పాకిస్థాన్– సౌదీ రక్షణ ఒప్పందం..**

పాకిస్థాన్–సౌదీ అరేబియా మధ్య గతేడాది ఓ రక్షణ ఒప్పందం జరిగింది. రెండు దేశాల్లో దేనిపైనైనా శత్రువు దాడి జరిపితే అది ఇద్దరిపైనా జరిగిన దాడిగా భావిస్తామని, అప్పుడు ఇరువురూ కలిసి ప్రత్యర్థితో పోరాడాలన్నది ఆ ఒప్పందం సారాంశం.

### 'బాదుడే బాదుడు'కు

# బ్రాండ్ అంబాసిడర్ గొడ్డలి పార్టీ

గుర్తుచేశారు. దీనికి విరుద్ధంగా, 2014 నుంచి 2019 మధ్య టీడీపీ పాలనలో ధరలు కేవలం రూ.13 మాత్రమే పెరిగాయని, అప్పుడు కూడా కేంద్రం ధరలు పెంచితే, చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర ఆదాయాన్ని తగ్గించుకుని ప్రజలకు రూ.2 ఉపశమనం కల్పించిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్రోల్‌పై వ్యాట్‌ను 31 శాతం నుంచి 35 శాతానికి, డీజిల్‌పై 22.25 శాతం నుంచి 27 శాతానికి పెంచిందని కూన రవికుమార్ ఆరోపించారు. దీనికి అదనంగా లీటర్‌కు ఫిక్స్‌డ్ వ్యాట్, రోడ్ డెవలప్‌మెంట్ సెస్ పేరుతో ప్రజలపై అదనపు భారం మోపారని పేర్కొన్నారు. రోడ్ల అభివృద్ధి పేరుతో వేల కోట్లు వసూలు చేసినా, రాష్ట్రంలో కనీసం గుంతలు కూడా పూడ్చలేదని ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్, దేశంలోనే అత్యధిక ఇంధన ధరలున్న రాష్ట్రంగా మారిందని, పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే లీటర్‌కు రూ.5 నుంచి రూ.10 వరకు అధికంగా వసూలు చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా వ్యాట్ లేదా సెస్ పెంచలేదని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ కార్యకర్తలు నిజంగా ప్రజల పక్షాన పోరాడాలనుకుంటే, ఐదేళ్లలో ప్రజలపై పెట్రో భారం మోపిన జగన్ నివాసం ముందు తాడేపల్లిలో ధర్నా చేయాలని సూచించారు. ప్రజలు చైతన్యవంతులని, వైసీపీ చేస్తున్న ఫేక్ రాజకీయాలను నమ్మే స్థితిలో లేరని కూన రవికుమార్ అన్నారు.

### ప్రధాని మోదీకి స్వీడన్

# అత్యున్నత పురస్కారం

ప్రస్థానంలో అందుకున్న 31వ అంతర్జాతీయ పురస్కారం అని చంద్రబాబు వెల్లడించారు. ప్రపంచ వేదికపై భారతదేశ ఖ్యాతిని పెంచడంలో ఆయన నాయకత్వం కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు.

### కేరళంలో కొలువుతీరిన

# కొత్త ప్రభుత్వానికి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు

కొలువుదీరిన మంత్రులందరికీ అభినందనలు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, కేరళంలో కొలువుదీరిన నూతన ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో పారదర్శకమైన, ప్రగతిశీలమైన సుపరిపాలనను అందిస్తూ కేరళంను మరింత అభ్యుదయ పథంలోకి తీసుకెళ్లాలని కోరారు. 'దేవుని సొంత దేశం'గా ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఖ్యాతి గడించిన కేరళం రాష్ట్రం, ఈ నూతన నాయకత్వంలో సరికొత్త అభివృద్ధిని, అపార సుసంపన్నతను సాధించాలంటూ పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# తిరుపతి స్పెషల్ సబ్ జైల్లో అనిత ఆకస్మిక తనిఖీలు

అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన హోం మంత్రి, జైళ్లు అనేవి శిక్షా కేంద్రాలు మాత్రమే కాదని, ఖైదీల్లో సత్ప్రవర్తన, పరివర్తన తీసుకురావడమే వాటి ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో తిరుపతి సబ్ జైలు ఎదుర్కొంటున్న స్థలాభావ సమస్య ప్రధానంగా తెరపైకి వచ్చింది. ప్రస్తుతం కేవలం 70 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న ఈ జైల్లో 120 మంది ఖైదీలు ఉండాల్సి ఉండగా, అంతకుమించి 140 మంది ఉన్నట్లు మంత్రి అనిత గుర్తించారు. ఈ నేపథ్యంలో జైలు సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రస్తుత స్థలాన్ని విస్తరించాలా లేదా సరికొత్తగా మరోచోట జైలు భవనాన్ని నిర్మించాలా అనే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆమె హామీ ఇచ్చారు. ఖైదీల భద్రత ప్రభుత్వ బాధ్యతని పేర్కొంటూనే, జైలు నుంచి పెరోల్‌పై బయటకు వచ్చే వారి కదలికలపై కూడా కఠిన నిఘా ఉంచుతున్నామని వెల్లడించారు. జైళ్ల శాఖలో త్వరలోనే పూర్తిస్థాయి ప్రక్షాళన చేపడతామని, ఖైదీలలో మార్పు తీసుకురావడంలో జైలు సిబ్బంది పాత్ర కీలకమని కొనియాడారు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థను, శాంతిభద్రతలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కూడా హోం మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. సమాజంలో సంచలనం సృష్టించిన కేసులను త్వరితగతిన విచారించి బాధితులకు న్యాయం చేయడం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు విజయవంతంగా పనిచేస్తున్నాయని, అవసరమైతే మరిన్ని కోర్టులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. వీటితో పాటు నిరుద్యోగులకు మేలు చేకూరుస్తూ, త్వరలోనే విడుదల చేయబోయే జాబ్ క్యాలెండర్ ద్వారా పోలీసు, ఫైర్, జైళ్ల శాఖల్లో ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని మంత్రి అనిత స్పష్టం చేశారు.

### పునాదుల దశలోనే అద్దాలకు

# రూ. 2,500 కోట్లు కేటాయించారు

కేటాయించి ప్రజా సొమ్మును వృధా చేస్తున్నారని మండిపడ్డారు. గత రెండేళ్లలో ఒక్క బిల్డింగ్ కూడా పూర్తి చేయలేదని, రైతులకు ఇవ్వాల్సిన రిటర్నబుల్ ప్లాట్లలో పనులు జరగడం లేదని విమర్శించారు. ప్రస్తుతం అమరావతిలో కేవలం మట్టి వ్యాపారం మాత్రమే జరుగుతోందని, రోజుకు వెయ్యి టిప్పర్లలో మట్టిని తరలిస్తూ టీడీపీ ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలను ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక, తన వీడియోలను యూట్యూబ్, ట్విట్టర్ల నుండి తొలగిస్తూ కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. కార్పొరేట్ సంస్థలకు, ప్రముఖులకు ప్రైమ్ లొకేషన్లలో భూములిస్తూ, నమ్ముకున్న 29 గ్రామాల రైతులను రోడ్డున పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి పెమ్మసానికి రైతుల కష్టాలు తెలియవన్నారు. ఇక ప్రభుత్వం కూలిపోతుందని అర్థమయ్యాకే పవన్ కల్యాణ్ కొత్త గెటప్‌లోకి మారారని, జనసేన కార్యకర్తలపై టీడీపీ దాడులు చేస్తున్నా ఆయన పట్టించుకోవడం లేదని విమర్శించారు.

# ఏపీని నమ్మకమైన భాగస్వామిగా నిలుపుతాం

నిర్వహించిన "యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా'' సదస్సులో లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**ఆంధ్రప్రదేశ్‌లో సహజసిద్ధ ప్రయోజనాలు**

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, "ఆధునిక న్యూక్లియర్ సాంకేతికతలైన స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, తదుపరి తరం రియాక్టర్ సిస్టమ్స్‌కు విస్తృత అవకాశాలున్నాయి. భారత్‌లో ఇంజనీరింగ్ ప్రతిభ, తయారీ రంగంలో నైపుణ్యం, తక్కువ ఖర్చుతో కూడిన ఉత్పత్తి వంటివి కలిసొచ్చే అంశాలు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు పారిశ్రామిక మౌలిక వసతులు, పోర్టులు, లాజిస్టిక్స్, వేగవంతమైన అమలు సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఇది భారతదేశానికి, ఏపీకి ఒక చరిత్రాత్మక అవకాశం'' అని వివరించారు. రాష్ట్రానికి ఉన్న సువిశాల తీరప్రాంతం, శక్తివంతమైన పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పారిశ్రామిక కారిడార్లు, ప్రతిష్టాత్మక పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ ఎకోసిస్టమ్ వంటివి అదనపు ప్రయోజనాలని తెలిపారు. పారిశ్రామికీకరణలో వేగం, అమలు అత్యంత ముఖ్యమని, ఇందులో న్యూక్లియర్ ఎకోసిస్టమ్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.

**ఎనర్జీ సెక్యూరిటీ మాకు అత్యంత కీలకం**

ప్రపంచ దేశాలు ఆర్థికవృద్ధి, పారిశ్రామిక వ్యాప్తి, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, కర్బన ఉద్గారాల తగ్గింపు వంటివి ఏకకాలంలో ఎలా సాధించాలని ఆలోచిస్తున్నాయని లోకేష్ అన్నారు. వాతావరణ మార్పులపై ఇచ్చిన హామీలను పాటిస్తూ, ఏఐ యుగానికి అవసరమైన విద్యుత్‌ను తక్కువ ఖర్చుతో, సురక్షితంగా ఎలా అందించాలన్నది పెద్ద సవాల్ అని పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆకాంక్షలు విస్తృతంగా ఉన్న నేపథ్యంలో ఇంధన భద్రత (ఎనర్జీ సెక్యూరిటీ) మాకు అత్యంత ప్రాధాన్య అంశం. నేడు ఏపీ దేశంలోనే కీలకమైన పారిశ్రామిక, డిజిటల్ కేంద్రంగా మారుతోంది," అని లోకేష్ స్పష్టం చేశారు.

**ఇంధన పరివర్తనపై ఆంధ్రప్రదేశ్ దృష్టి**

రాష్ట్రంలో కొత్త పారిశ్రామిక కారిడార్లను నిర్మిస్తున్నామని, ఎలక్ట్రానిక్స్ తయారీ సామర్థ్యాన్ని పెంచుతున్నామని లోకేష్ తెలిపారు. విశాఖపట్నాన్ని ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని, అక్కడ 6 గిగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్లు రాబోతున్నాయని వెల్లడించారు.భవిష్యత్ పరిశ్రమలకు భారీ పరిమాణంలో, 24/7 నిరంతరాయంగా, కాలుష్యరహిత, తక్కువ ఖర్చుతో కూడిన విద్యుత్ అవసరమని, అందుకే ఇంధన ప్రణాళిక ఆర్థిక ప్రణాళికలో కీలకంగా మారిందని వివరించారు. "మా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా రెన్యూవబుల్స్, స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్‌మిషన్, గ్రిడ్ ఆధునీకరణ వంటి రంగాల్లో సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నాం," అని ఆయన ప్రకటించారు.

**భవిష్యత్తులో భారీగా విద్యుత్ అవసరం**

భవిష్యత్ పారిశ్రామిక వృద్ధికి కేవలం పునరుత్పాదక శక్తి సరిపోదని తాము వాస్తవికంగా ఆలోచిస్తున్నామని లోకేష్ అన్నారు. ఏఐ కంప్యూటింగ్ విస్తరిస్తున్న కొద్దీ విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరుగుతోందని, ఒక హైపర్‌స్కేల్ ఏఐ–నేటివ్ డేటా సెంటర్ ఒక మధ్యస్థ పట్టణానికి సమానమైన విద్యుత్‌ను వినియోగిస్తుందని ఉదహరించారు. గ్లోబల్ కంపెనీలు విశాఖలో గిగావాట్ సామర్థ్యంగల ఏఐ–నేటివ్ డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకొస్తున్నాయని, వీటికి భారీ విద్యుత్ అవసరమవుతుందని తెలిపారు.

**డేటాసెంటర్ల చుట్టూ తయారీ ఎకోసిస్టమ్**

తమ దృష్టిలో డేటా సెంటర్ అంటే కేవలం సర్వర్లతో కూడిన భవనాలకు ఆతిథ్యమివ్వడం కాదని, దాని చుట్టూ ఒక పూర్తిస్థాయి తయారీ ఎకోసిస్టమ్‌ను నిర్మించడమే తమ లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు. కూలింగ్ సిస్టమ్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, ట్రాన్స్‌ఫార్మర్లు, బ్యాటరీ స్టోరేజ్ వంటి వాటిని స్థానికంగా తయారు చేయడాన్ని ప్రోత్సహిస్తామని తెలిపారు. ఏఐ టెక్నీషియన్లు, ఎనర్జీ ఇంజనీర్ల కోసం ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి సంస్థలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

**న్యూక్లియర్ ఎనర్జీ సప్లయ్ చైన్‌లో భాగస్వామ్యం**

న్యూక్లియర్ ఎనర్జీని కూడా ఒక పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థగా చూడాలని లోకేష్ అభిప్రాయపడ్డారు. కేవలం విద్యుత్ ఉత్పత్తికే పరిమితం కాకుండా, పూర్తి న్యూక్లియర్ వాల్యూ చైన్‌లో భాగస్వామ్యం కావడమే ఏపీకి దీర్ఘకాలిక అవకాశమని అన్నారు. కీలక విడిభాగాలు తయారు చేయడం, అత్యాధునిక ఇంజనీరింగ్ సామర్థ్యాలు నిర్మించడం, ప్రపంచస్థాయి భద్రతా ప్రమాణాలు నెలకొల్పడం, భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌కు శిక్షణ ఇవ్వడం వంటి వాటిపై దృష్టి సారిస్తామని వెల్లడించారు.

**ఎకో సిస్టమ్ నిర్మాణానికి సరైన సమయం**

న్యూక్లియర్ ప్రాజెక్టులకు బదులుగా న్యూక్లియర్ పారిశ్రామిక ఎకోసిస్టమ్‌లను నిర్మించడానికి ఇదే సరైన సమయమని లోకేష్ పేర్కొన్నారు. అణుశక్తి విశ్వసనీయ బేస్‌లోడ్ విద్యుత్‌ను అందిస్తుందని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని, దీర్ఘకాలంలో పోటీ ధరలకు విద్యుత్‌ను అందిస్తుందని వివరించారు. ఆధునిక న్యూక్లియర్ టెక్నాలజీల వల్ల భద్రతా ప్రమాణాలు కూడా గణనీయంగా మెరుగుపడ్డాయని గుర్తుచేశారు.

**ఇంధన భవిష్యత్ పైనే ఏఐ భవిష్యత్**

ఏఐ విప్లవం వల్ల ఇంధనానికి డిమాండ్ పెరిగిందని, దీనివల్ల న్యూక్లియర్ ఎనర్జీ ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయని లోకేష్ అన్నారు. "ఏఐ భవిష్యత్తు ఇంధన భవిష్యత్తుపై ఆధారపడి ఉంటుంది. భవిష్యత్తులో నమ్మకమైన, స్వచ్ఛమైన బేస్‌లోడ్ విద్యుత్ తప్పనిసరి. ఇది ప్రభుత్వాలు, టెక్నాలజీ ప్రొవైడర్లు, పెట్టుబడిదారుల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాలకు అపారమైన అవకాశాలు సృష్టిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఆ భవిష్యత్తులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటోంది," అని ఆయన తెలిపారు.

**యూఎస్–ఇండియా న్యూక్లియర్ అధ్యాయం**

భారత్–అమెరికా సహకారం ఇప్పటికే టెక్నాలజీ, రక్షణ, సెమీకండక్టర్లు వంటి రంగాల్లో మార్పులు తెచ్చిందని, ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో తదుపరి ప్రధాన అధ్యాయం అణుశక్తి రంగమే కాగలదని లోకేష్ బలమైన విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఇంధన భాగస్వామ్యంగా కాకుండా, పారిశ్రామిక, తయారీ, ఆవిష్కరణల భాగస్వామ్యంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం పటిష్ఠమైన ఇంధన, పారిశ్రామిక పునాదులు నిర్మిస్తున్నామని, దీర్ఘకాలిక దార్శనికత కలిగిన గ్లోబల్ భాగస్వాములతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేష్ తన ప్రసంగాన్ని ముగించారు.

### ఏపీలో 'ఎస్ఐఆర్'.. అలర్ట్‌గా ఉండాలంటూ

# పార్టీ శ్రేణులకు సజ్జల ఆదేశం

చేశారు. ఈ ఓటర్ల సవరణ ప్రక్రియ జూన్ 15న ప్రారంభమై సెప్టెంబర్ వరకు అత్యంత కీలకమైన దశల వారీగా సాగనుందని ఆయన వివరించారు. సజ్జల వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం, జూన్ 15 నుంచి జూలై 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తారు. అనంతరం జూలై 21న ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరుగుతుంది. ఆ తర్వాత ఓటర్ల నుంచి వచ్చే అభ్యంతరాల స్వీకరణ, వాటి పరిష్కార ప్రక్రియను పూర్తి చేసి, చివరగా సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేస్తారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ అత్యంత ప్రాధాన్యత కలిగినది కావడంతో, పార్టీ తరఫున నియమించిన కమిటీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ ఓటర్ల సవరణ క్రతువులో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని సజ్జల స్పష్టం చేశారు. బూత్ లెవల్ ఆఫీసర్లతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, వైసీపీ సానుభూతిపరుల ఓట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితా నుండి తొలగించబడకుండా డ్రాఫ్ట్ స్థాయిలోనే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం బీఎల్ఏలకు త్వరలోనే ప్రత్యేక ఓరియెంటేషన్, శిక్షణ ఇస్తామని ప్రకటించారు. ఇది 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' కావడం వల్ల ఒకసారి ఓటు తొలగిస్తే మళ్లీ చేర్చడం చాలా కష్టమని, ఎన్యూమరేషన్ ఫామ్ ఇస్తేనే ఓటు భద్రంగా ఉంటుందనే విషయాన్ని క్షేత్రస్థాయిలో ఓటర్లకు వివరించి వారిని చైతన్యపరచాలన్నారు. ఈ సుదీర్ఘ ప్రక్రియలో సమర్థవంతంగా పనిచేసి, బాధ్యతలను నెరవేర్చే బీఎల్ఏలకు రాబోయే రోజుల్లో పార్టీలో తగిన గుర్తింపు, పురస్కారాలు తప్పకుండా ఉంటాయని సజ్జల రామకృష్ణారెడ్డి భరోసా ఇచ్చారు.

# ఎడిటర్ వాయిస్

## జగన్ ముందస్తు ప్రయోగం.. సక్సెస్ రేటు ఎంత?

వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 2029 ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలని చూస్తున్నారు. ఒక విధంగా చూస్తే పార్టీకి ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారనున్నాయని అంటున్నారు. ఈ ఎన్నికల్లో కూడా వైసీపీ ఓటమి పాలు అయితే 2034 వరకూ పార్టీ నిలిచి గెలిచే అవకాశాలు ఏ మేరకు ఉంటాయన్న చర్చ ఉండనే ఉంది. అందుకే ఈసారి గెలుపు గుర్రాన్ని ఆరు నూరు అయినా ఎక్కాల్సిందే అన్నది వైసీపీ అధినేత పట్టుదలగా ఉంది. దాని కోసం ఆయన అనేక వ్యూహాలతో సిద్ధంగా ఉన్నారు. దానిలో ఒకటిగా ముందస్తు ప్రయోగం చేయడానికి చూస్తున్నారు అని అంటున్నారు. ఇది ప్రచారంలోకి వచ్చిన విషయంగా కూడా ఉంది.

**సగానికి పైగా సీట్లలో :** ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. ఇందులో సగానికి పైగా సీట్లలో ముందస్తుగా అభ్యర్థులను ప్రకటినాలని జగన్ ఆలోచిస్తున్నారు అన్నది ప్రచారంలో ఉన్న మాట. అంటే 90 దాకా సీట్లలో అభ్యర్థులను మూడేళ్లకు ముందే ప్రకటిస్తారు అన్న మాట. ఆ విధంగా చేయడం ద్వారా ఆయా నియోజకవర్గాలలో ఇప్పటి నుంచే వారు కట్టుబడి కష్టపడి పనిచేస్తారు అని గ్రాస్ రూట్ లెవెల్ నుంచి నియోజకవర్గం వరకూ ఖర్చులు వ్యయ ప్రయాసలు సాధక బాధలు వారే పడతారు అని వైసీపీ అధినాయకత్వం భావిస్తోంది. పార్టీని వారు ఒక విధంగా మరింతగా సొంతం చేసుకుంటారని వారిలో తమకే సీటు ఇచ్చారు కాబట్టి గెలిచి రావాలన్న పట్టుదల కనిపిస్తుందని కూడా అంటున్నారు. అందుకే ఎంపిక చేసిన నియోజకవర్గాలలో ముందస్తుగా అభ్యర్థుల ప్రకటన ఉంటుందని అంటున్నారు.

**వీరికి టికెట్ కచ్చితమే :** ఏ పార్టీలో అయినా పాతిక శాతం టికెట్లు ఎపుడూ కొందరు సీనియర్లకు కచ్చితంగా ఇస్తారు. అలా వైసీపీలో కూడా సీనియర్ నేతలు మాజీ మంత్రులకు టికెట్లు ఎటూ ఖరారు చేస్తారు. అది అఫీషియల్ గా ప్రకటిస్తే వారితో పాటు క్యాడర్ లోనూ కొత్త ఉత్సాహం వస్తుందని ఫలితంగా వారంతా ముందుకు వచ్చి పని చేస్తారని హైకమాండ్ ఊహిస్తోంది అంటున్నారు. వీరితో పాటు మరో పాతిక శాతం మందిని బలం అధారంగా సామాజిక వర్గ సమీకరణలు ఇతర లెక్కలు చూసుకుని ఎంపిక చేస్తే సగానికి సగం ఏపీలో ముందస్తుగా వైసీపీ అభ్యర్థులను ప్రకటించినట్లు అవుతుందని భావిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఎన్నికల మూడ్ ముందే వస్తుందని పార్టీ కూడా రీ యాక్టివ్ అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ విధంగా సగం రాష్ట్రంలో వైసీపీ జోరు అందుకుంటే ఆ ప్రభావం మిగిలిన చోట్ల కూడా కనిపించి టోటల్ గా ఫ్యాన్ స్పీడ్ యమ రేంజిలో పెరిగిపోతుందని కూడా భావిస్తున్నారు.

**మైనస్ పాయింట్లు ఇవే :** అయితే ముందుగా వైసీపీ అభ్యర్థులను ప్రకటించడం వల్ల ఇబ్బందులు కూడా ఉన్నాయని అంటున్నారు. అది కూడా మూడేళ్ళకు ముందే ప్రకటించడం వల్ల ఆయా చోట్ల కూటమికి చాన్స్ ఇచ్చినట్లు అవుతుందని అంటున్నారు. వారు వీరిని మించిన వారిని బలవంతులను రంగంలోకి దింపితే అపుడు వైసీపీకి ఇబ్బంది అవుతుందని కూడా అంటున్నారు. అంతే కాదు వైసీపీ అభ్యర్ధులను చూసి అన్ని విధాలుగా మెరుగైన అభ్యర్ధులను కూటమి పార్టీలు సెలెక్ట్ చేసుకోవడానికి ఒక గోల్డెన్ చాన్స్ గా ఇది ఉపయోగపడుతుందని అంటున్నారు. మరో వైపు చూస్తే సొంత పార్టీలోనే ఈ నిర్ణయం వల్ల చాలా మంది ఆశావహులు డీలా పడిపోవచ్చు అని వారు మూడేళ్ళకు ముందే వైసీపీని వీడి ఇతర పార్టీలలో చేరేందుకు యత్నించవచ్చు అని అది వైసీపీకి బూమరాంగ్ అవుతుందని కూడా అంటున్నారు. అయితే ఈ ముందస్తు ప్రయోగం మీద వైసీపీలో అయితే ఇంకా తర్జన భర్జన పడుతున్నరు కానీ నిర్ణయానికి రాలేదని అంటున్నారు. చూడాలి మరి ఈ ప్రచారం ఏ విధంగా ముందుకు సాగుతుందో.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైం వాయిస్

## హాఫీజ్‌పేట్‌లో భారీ మోసం.. బోర్డు తిప్పేసిన కన్సల్టెన్సీ

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** మియాపూర్ పీఎస్ పరిధిలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. హాఫీజ్‌పేట్‌లో సీడీ దశరథ్ కన్సల్టెన్సీ బోర్డు తిప్పేసింది. విదేశాల్లో ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను ముగ్గురు నిందితులు మోసం చేశారు. ఒక్కొక్కరి నుంచి రూ.6లక్షలు చొప్పున వసూలు చేశారు. నిందితులు అర్చన, సోమశేఖర్, రాజేంద్రప్రసాద్ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వారికోసం పోలీసులు గాలింపు చేపట్టారు. బాధితులు ఎంతమంది ఉన్నారనే అంశంపై విచారణ కొనసాగిస్తున్నారు.

## షాకింగ్.. అప్పు ఇచ్చిన 8 మందినీ చంపేందుకు ప్లాన్

**మొయినాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ జంట హత్యల కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. నిందితుల విచారణలో విస్తుగొలిపే విషయాలు వెలుగులోకి వచ్చాయి. తమకు అప్పు ఇచ్చిన 8 మందినీ చంపేందుకు కరీమా బేగం దంపతులు, మరో వ్యక్తి పథక రచన చేశారు. హత్యకు ప్లాన్ చేసిన 8 మంది మహిళల్లో ఇద్దరిని చంపగా.. మరో ఆరుగురిని కూడా అక్కడికి ఫాంహౌస్‌కు పిలిచారు. వారు అక్కడికి వెళ్లకపోవడంతో ప్రాణాలు దక్కించుకున్నారు. ఇద్దరు మహిళల హత్య ఘటన వెలుగు చూసిన తర్వాత తమకూ ప్రాణహాని ఉందంటూ ఆరుగురు మహిళలు పోలీసులను ఆశ్రయించారు.

**ఏం జరిగిందంటే..**

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం ఇందిరమ్మ కాలనీకి చెందిన ఆబేదాబేగం, మహబూబాబీ.. అదే కాలనీలో ఉండే దంపతులు కరీమాబేగం, రెహమాన్, వీరి బంధువు నయీంకు వేర్వేరుగా కొంత డబ్బు అప్పుగా ఇచ్చారు. చాలారోజులు అవడంతో డబ్బులు తిరిగివ్వాలని వారిపై మహిళలిద్దరూ ఒత్తిడి తెచ్చారు. దీంతో వారిని చంపేయాలని కరీమాబేగం, రెహమాన్, నయీం పథకం వేశారు. డబ్బు ఇస్తామని నమ్మించి ముందుగా మహబూబాబీని మొయినాబాద్ సమీపంలోని తోల్కట్ట ఫాంహౌస్ వద్దకు తీసుకెళ్లి గొంతు నులిమి హత్య చేసి, అక్కడే గొయ్యి తీసి మృతదేహాన్ని పూడ్చిపెట్టారు. ఆ తరువాత ఆబేదాబేగంను కూడా అక్కడికే తీసుకెళ్లి అదేరీతిలో హత్య చేసి పాతిపెట్టారు. నిందితుల సమాచారంతో తాండూరు గ్రామీణ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, యాలాల ఎస్సై విఠల్‌రెడ్డి, బషీరాబాద్, చేవెళ్ల, మొయినాబాద్ పోలీసు సిబ్బంది చేరుకొని తవ్వకాలు చేపట్టగా మహబూబాబీ అస్థిపంజరం బయటపడింది. తరువాత ఆబేదాబేగం మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం నిందితులను విచారించగా.. అప్పు ఇచ్చిన మరో ఆరుగురు మహిళలనూ చంపేందుకు ప్లాన్ చేసినట్లు షాకింగ్ విషయాన్ని వెల్లడించారు.

## భూమి కోసం అక్కను హత్య చేసిన తమ్ముడు



**ఆత్మకూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** భూ తగాదాల కారణంగా తమ్ముడు తన అక్కపై కత్తితో దాడిచేసి హత్య చేశాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) పోలీస్ స్టేషన్ పరిధి తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సురిగి సైదులుకు, అతడి సోదరి అంజమ్మకు మధ్య భూమి కోసం గొడవలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి గతంలో ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇరువర్గాలను బైండోవర్ చేసి పోలీసులు హెచ్చరించారు. ఈ క్రమంలో ఆమెను అడ్డు తప్పిస్తే త్వరగా భూమిని సొంతం చేసుకోవచ్చని సైదులు భావించాడు. పనికి వెళ్తున్న అంజమ్మపై విచక్షణారహితంగా కత్తితో దాడి చేసి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పీజీ వైద్య విద్యార్థినికి లైంగిక వేధింపులు

**ఆదిలాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదిలాబాద్ రిమ్స్‌లో పీజీ వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థినిపై లైంగిక వేధింపుల ఘటన కలకలం రేపింది. ఈ దారుణం ఈ నెల 9న అర్ధరాత్రి చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగు చూసింది. రిమ్స్ శస్త్రచికిత్సల విభాగంలో పీజీ వైద్య విద్యార్థినిని నర్సింగ్ ఆఫీసర్ (పురుష స్టాఫ్ నర్సు) కోటావార్ సాయిరాం వేధింపులకు గురి చేశాడు. బాధితురాలు ఆపరేషన్ థియేటర్‌లో విధులు పూర్తి చేసుకున్న తరువాత నిందితుడు ఆమెను లైంగికంగా వేధించే యత్నం చేశాడు. ఆమె కేకలు వేయడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటన గురించి రిమ్స్ సంచాలకుడికి జూడాలు మరుసటి రోజు సమాచారం ఇవ్వడంతో పాటు బాధితురాలితో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం సాయిరాంను ఈ నెల 13న అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణకు కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. రిమ్స్ సంచాలకుడు డాక్టర్ రాథోడ్ జైసింగ్‌ను వివరణ కోరగా లైంగిక వేధింపుల ఘటన వాస్తవమేనని, విచారణ కమిటీని నియమించామని తెలిపారు.

బండి భగీరథ్ స్నేహితులను

## విచారించిన పోలీసులు

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** పోక్సో కేసులో బండి భగీరథ్ అరెస్టయిన విషయం తెలిసిందే. ఈక్రమంలో ఆయన స్నేహితులను పేట్ బషీరాబాద్ పీఎస్‌లో పోలీసులు విచారించారు. ఘటన జరిగిన రోజు అసలేం జరిగిందనే విషయాలపై ఆరా తీశారు. వారి వాంగ్మూలాలను పోలీసులు రికార్డు చేశారు.

## కారు-బైక్ ఢీ.. దంపతుల దుర్మరణం

**గజ్వేల్, విశ్వం వాయిస్ న్యూస్ :** సిద్దిపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతిచెందారు. గజ్వేల్ మండలం పిడిచేడు సమీపంలోని పత్తిమిల్లు వద్ద కారు-బైక్ ఢీకొన్నాయి. ఈ ఘటనలో శేర్‌పల్లికి చెందిన భార్యాభర్తలు అత్తెల్లి ప్రవీణ్, జ్యోతి అక్కడికక్కడే మృతిచెందారు. వారు గజ్వేల్ నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## రోడ్డు ప్రమాదం..

**భార్య మృతి, భర్త, కుమారుడికి తీవ్రగాయాలు**

**పెద్దకొడపగల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. పెద్దకొడపగల్ మండలం బేగంపూర్ వద్ద ఎన్‌హెచ్-161పై బైక్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందగా.. ఆమె భర్త, కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. వారిద్దరినీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతురాలిని రేష్మగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మహిళ మెడలో

## రెండున్నర తులాల బంగారు గొలుసు చోరీ

**పరవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం జాజులవానిపాలెంలో మహిళ మెడలో గొలుసు చోరీకి గురైంది. పాన్ షాప్‌లో ఉన్న మహిళ మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసును ఓ దుండగుడు దొంగిలించాడు. అనంతరం అక్కడి నుంచి పరారై సమీపంలోని తుప్పల్లో దాక్కున్నాడు. స్థానికుల సమాచారంతో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఫొటోలు, వీడియోలతో బెదిరించి..

**డబ్బులు వసూలు చేసి..**




**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** రహస్య ఫొటోలు, వీడియోలతో ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించిన ఓ మహిళ గత మూడేళ్లుగా డబ్బులు వసూలు చేసింది. విసిగిపోయిన ఆయన పోలీసులను ఆశ్రయించడంతో అరెస్టయ్యింది. ఖైరతాబాద్ ఏఎస్‌వో కార్యాలయంలో పని చేస్తున్న కిరణ్‌కు సూరారం కాలనీకి చెందిన ఓ మహిళతో పరిచయం ఏర్పడింది. అది క్రమంగా వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలో ఫొటోలు, వీడియోలు తీసిన సదరు మహిళ.. ఆయన్ను బెదిరించడం మొదలు పెట్టింది. అంతేకాకుండా హోటల్ రూమ్‌లలో కలిసినప్పటి స్లిప్పులను తన వద్ద ఉంచుకొని డబ్బులు డిమాండ్ చేసింది. మూడేళ్లుగా ఇదే తంతు నడుస్తోంది. దీంతో విసిగిపోయిన ఆయన పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఆమెను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# కిసాన్ వాయిస్

## పదండి.. పార్ట్‌టైమ్ వ్యవసాయానికి..



**పొలం కొనక్కర్లేదు..**
**సాగు పద్ధతులు తెలియవన్న చింతాలేదు..**
**నష్టం వస్తుందేమోనన్న బెంగా లేదు... నెలకు, చదరపు అడుగుకు ఇంత... అని అద్దె చెల్లిస్తే చాలు..**
**పొలం మీ సొంతమవుతుంది!!.**

**కావాల్సిన పంటలు పండించుకోవచ్చు.**
**దిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ లాంటి నగరాల్లో ఉండేవాళ్లు ఇప్పటికే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు!!**

రమేశ్, లత దంపతులు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. చెరో కంపెనీలో వేర్వేరు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. ఫ్రెండ్ సలహాతో నగరానికి 30కి.మీ. దూరంలో ఉన్న పొలంలో వెయ్యి చదరపు అడుగుల స్థలాన్ని అద్దెకు తీసుకుని, కూరగాయలు పండిస్తున్నారు. ఆదివారం పొద్దున్నే కారులో భార్యాభర్తలిద్దరూ పొలానికి వెళ్లి, కలుపు తీయడం, ఎరువులు వేయడం, నీళ్లు పెట్టడం లాంటి పనులు చేస్తారు. ఇటువంటి జంటలు ఇప్పుడు వందల్లో ఉన్నాయి.

**అద్దెకు పొలం**

దాదాపు పదేళ్ల క్రితం బెంగళూరులో 'స్వయంకృషి' పేరుతో ఇలా పొలాన్ని అద్దెకిచ్చే విధానాన్ని ప్రారంభించారు ఎం.సునీల్ కుమార్. ఎం.ఎస్సీ. చదివి కొంతకాలం కార్పొరేట్ ఉద్యోగం చేశాక మానేసి వ్యవసాయం వైపు మళ్లిన సునీల్ మొదట్లో చదరపు అడుగు రెండు రూపాయలకు అద్దెకిచ్చేవాడు. ఇప్పుడది మూడున్నర అయింది. నాలుగు నెలలనుంచి ఏడాది వరకూ ఎన్ని నెలలైనా, ఎన్ని అడుగులైనా అద్దెకు తీసుకోవచ్చు. అలాంటిదే మరో సంస్థ ఫార్మిజెన్. షమీక్ చక్రవర్తి బెంగళూరులోనే ఒక కంపెనీలో డైరెక్టర్‌గా పనిచేసేవాడు. బయట ఆర్గానిక్ అనిచెప్పి అమ్ముతున్నవన్నీ సేంద్రియ ఉత్పత్తులే కాదని అర్థమై మిద్దె మీద పండించుకుందామనుకున్నారు. అక్కడ స్థలం సరిపోక, శివార్లలో ఒక రైతు దగ్గర 600 గజాల స్థలం లీజుకు తీసుకుని సాగు మొదలుపెట్టారు. రోజూ నీరు పెట్టే పని రైతు చూసుకోవాలనీ, వారాంతాల్లో తాము వస్తామని ఒప్పందం చేసుకున్నారు. అలా వెళ్లడానికి వీలుకానప్పుడు పంట చెడిపోయేది. ఏం చేయాలా అని ఆలోచిస్తున్నప్పుడు వచ్చింది 'మినీ ఫార్మ్' ఐడియా. చక్రవర్తి భార్య గీతాంజలి, మరో స్నేహితుడు బాలసుబ్రహ్మణ్యంతో కలిసి 'ఫార్మిజెన్' స్టార్టప్‌ని ప్రారంభించారు. ఈ సంస్థ ఇప్పుడు బెంగళూరు, హైదరాబాద్, చెన్నై చుట్టుపక్కల మినీ ఫార్మ్‌ని నిర్వహిస్తోంది. పార్ట్ టైమ్ రైతు అవతారం ఎత్తాలనుకునేవాళ్లు ఫార్మిజెన్ యాప్ డౌన్లోడ్ చేసుకుని సబ్‌స్క్రైబర్లుగా మారొచ్చు. 600 చ.అడుగుల పొలాన్ని అద్దెకు తీసుకుని నచ్చిన పంటలు పండించుకోవచ్చు. ఎడిబుల్ రూట్స్, గ్రీన్‌లీఫ్ ఇండియా, ఆర్గానిక్ మాటి, కోసర ఫార్మ్స్... ఇలాంటి ఎన్నో సంస్థలు దేశవ్యాప్తంగా నగరాల శివారు గ్రామాల్లో చదరపు అడుగుల లెక్కన పొలాన్ని అద్దెకు ఇస్తున్నాయి. పెట్టుబడి తదితర ఖర్చులన్నీ సంస్థలే భరిస్తాయి. సాగు పని అంతా కూడా రైతులే చేస్తారు. అద్దెకు తీసుకున్న వాళ్లు వారాంతాల్లో వెళ్లి ఆసక్తి మేరకు అందులో భాగస్వాములు కావచ్చు. ఒకవేళ పనుల ఒత్తిడిలో వెళ్లడం వీలుకాకపోయినా పంటకు ఢోకా లేదు. సంస్థ సిబ్బందే అన్నీ చూసుకుంటారు. యాప్ ద్వారా పంట ఎదుగుదల వివరాలను అద్దె యజమానికి తెలియజేస్తూ ఉంటారు.

**లాభాలెన్నో!**

సొంత పొలమూ పెద్ద మొత్తంలో పెట్టుబడి లాంటివి లేకుండా సాగు అనుభవం సొంతమవుతుంది.

ఉద్యోగం చేసుకుంటూనే ఈ పని చేయవచ్చు.

పొలాలమధ్య ప్రశాంత వాతావరణంలో గడపడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుంది.

క్రిమిసంహారకాలు, రసాయన ఎరువులు వాడకుండా తమ చేతులతో పండించిన కూరగాయలు తింటున్నామన్న తృప్తి ఉంటుంది.

నగరాల్లో పుట్టి పెరుగుతున్న పిల్లలకు వ్యవసాయానికి సంబంధించిన పనుల పట్ల అవగాహన కలుగుతుంది.

మట్టి, నీరు, వాతావరణం... వీటన్నిటికీ మనిషి కష్టం తోడైతేనే టేబుల్ మీదికి భోజనం వస్తుందని అర్థమవుతుంది.

కష్టపడి పండించుకున్న పంట కాబట్టి సహజంగానే ఆహార వృథా తగ్గుతుంది.

వేర్వేరు పంటల్ని సేంద్రియ విధానంలో పండించడం వల్ల నేల సారవంతంగా ఉంటుంది.

అద్దె రైతుల బృందాలను ఏర్పాటుచేసి సాగులో మెలకువలు నేర్పడం, ఉత్పత్తుల నిల్వకు కోల్డ్‌స్టోరేజి ఏర్పాటు, వారంలో ఒకరోజు సంత నిర్వహించి దిగుబడులను నేరుగా విక్రయించడం... ఇలాంటి ఎన్నో పనులను ఈ సంస్థలు నిర్వహిస్తున్నాయి. ఆలస్యం దేనికి? మీకు దగ్గరలో పొలాన్ని అద్దెకిచ్చే సంస్థలు ఏమున్నాయో వెతకండి మరి!

### ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్న

# మట్టి మాఫియా : జక్కంపూడి

**మృతిని కుటుంబానికి 20లక్షల పరిహారం - అధికారుల నిర్లక్ష్యమే ప్రజల ప్రాణాలను బలి కొంటుంది**







**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గంలో ప్రజాప్రతినిధుల స్వార్థ సంపాదనకు అధికారులు అండదండగా నిలుస్తున్నారని దీంతో మట్టి మాఫియా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలను గాలిలో కలిపేస్తున్నారని వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రాత్రి జంబుపట్నంలో నరసాపురం గ్రామానికి చెందిన నొక్కి రాజువర్మ బైకును, మట్టి మాఫియా టిప్పర్ డీ కోవడంతో రాజువర్మ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో యువకుడు విక్కికి తీవ్ర గాయాలు కావడంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో వారి కుటుంబం వీధిన పడిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రాత్రి సంఘటన స్థలానికి చేరుకున్న జక్కంపూడి సుమారు 12 గంటలు పాటు మృతదేహం దగ్గరే ఉండి, బాధిత కుటుంబానికి అన్ని విధాల న్యాయం చేశాడని పలు గ్రామాల ప్రజలు జక్కంపూడిని అభినందించారు. సోమవారం తెల్లవారుజామున వైకాపా శ్రేణులు, బాధిత కుటుంబసభ్యులు కోరుకొండ ఆర్టిసి కాంప్లెక్స్ వద్ద జాతీయ రహదారిపైకి చేరుకుని సుమారు 5 గంటల పాటు భారీ రాస్తారోకో నిర్వహించారు. దీంతో రెండు వైపులా కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించడంతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రంగంలోకి దిగిన జిల్లా పోలీస్ యంత్రాంగం బలవంతంగా ఆందోళనకాలను పోలీసు వాహనాల్లో రాజమహేంద్రవరం తరలించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతి మండలంలోని 14 చెరువులలో మట్టిని, రియల్ ఎస్టేట్ లకు తరలించడంతో పాటు ఇసుక, క్వారీల ద్వారా రోజుకు సుమారు కోటి రూపాయల వరకు సంపాదిస్తున్నారని, బాధిత కుటుంబానికి రోజు సంపాదన పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.చెల్లిబోయిన వేణుగోపాల్ కృష్ణ మాట్లాడుతూ మట్టి తవ్వకాల్లో అనుమతులు గోరంత తీసుకొని కొండంత తరలిస్తున్న సంబంధితశాఖల అధికారులు అమ్యామ్యాల ముసుగులు ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటూ బాధ్యతలు విస్మరిస్తున్నారని అందువల్లే ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు.



మాజీ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ మాఫియా వాహనాలపై పరిమితికి మించి అధికంగా తరలిస్తున్న, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 12 గంటల పాటు జరిగిన పోలీసుల హైడ్రామా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అనంతరం బాధిత కుటుంబానికి టిప్పర్ యాజమాన్యం 15 లక్షలు, మానవతా దృక్పథంతో పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణమూర్తి లక్ష రూపాయలు, శాసనసభ్యుల తీరును ఇంటింటికి వెళ్లి ఎండగడుతూ, బిక్షాటన చేసి నాలుగు లక్ష రూపాయలు వెరసి ఆ కుటుంబానికి అందజేయడం జరుగుతుందన్నారు. వైకాపా నాయకులు మృతదేహాన్ని సందర్శించి, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణ రెడ్డి, వెంకట్రావు, గూడూరి శ్రీనివాస్, మారిశెట్టి తేజో నాయుడు, కళ్యాణం రాంబాబు, కొండపల్లి దుర్గారావు, కర్రి నాగేశ్వరరావు, నక్కా రాంబాబు, అడపా కనకరాజు, గణేశుల పోసియ్య, పిట్టా కృష్ణ, కంటే సత్తిబాబు, తోరాట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### పోలవరం సహా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై

# సీఎం చంద్రబాబు సమీక్ష

**సమీక్షకు హాజరైన మంత్రి నిమ్మల, చైర్మన్ లీలాకృష్ణ**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలవరం సహా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై సోమవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు , రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఇటీవల విడుదల చేసిన ఇరిగేషన్ క్యాలెండర్‌కు అనుగుణంగా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు నిర్దేశిత గడువులో పూర్తి కావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వాటర్ మేనేజ్మెంట్‌లో సాగునీటి సంఘాలతో పాటు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా భూగర్భ జలాల సద్వినియోగం కోసం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యవసాయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి ప్రాజెక్టుల అమలులో వేగం పెంచాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ , ముఖ్యమంత్రి కార్యదర్శి ఏ.వి రాజమౌళి, ఇరిగేషన్ చీఫ్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### కేశవరంను సమస్యలు లేని

# గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు**



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** కేశవరంను సమస్యలులేని గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు.కేశవరం ఎన్టీఆర్ కాలనీలో సి.సి.రోడ్లు, డ్రైన్లు నిర్మాణంకు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శంఖుస్థాపన చేశారు. మండపేట మండలం కేశవరం గ్రామంలో ఎన్టీఆర్ హౌస్సింగ్ కాలనీలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.49.00 లక్షలతో నిర్మించనున్న 4 సి.సి రోడ్లు నిర్మాణం కు సోమవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ హౌస్సింగ్ కాలనీలో కూటమి నాయకులు, అధికారులతో కలసి ఎమ్మెల్యే వేగుళ్ళ పర్యటించారు. ఈ సమయంలో అక్కడి ప్రజలు మంచినీరు, కరెంటు వంటి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆర్.డబ్ల్యూ.ఎస్., ట్రాన్స్కో అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే స్పందనపై అక్కడి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండపేట మండల టీడీపీ అధ్యక్షులు కర్రి తాతరాజు, టిడిపి నాయకులు కంటిపూడి శ్రీను, ఎంపిపి ఉండమట్ల వాసు, ఉండమట్ల సురేష్, ఆళ్ళ రాజుబాబు, పినిపే రాజు, గారపాటి శ్రీను, శిరంగి ఈశ్వరరావు, ఉండమట్ల తాతాజీ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెంచరీకి చేరువలో నిత్య విద్యార్థి

**తాజా సెమిస్టర్‌లో 16కోర్సులు పూర్తి చేసి 89 డిగ్రీలు సాధించిన డాక్టర్ రామారెడ్డి**
**12కోర్సుల్లో టాపర్ గా నిలిచిన సరస్వతి పుత్రుడు -10కోర్సుల్లో ఎలైట్ గోల్డ్, 6 కోర్సుల్లో ఎలైట్ సిల్వర్**
**-జీవితంలో చదువు భాగంగా మారిందన్న డాక్టర్ రామారెడ్డి**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నిరంతరం అభ్యసిస్తూ, జ్ఞానవృద్ధిని జీవన విధానంగా మార్చుకుని చదువుకి ఎడిక్ట్ అయిపోయిన డాక్టర్ కర్రి రామారెడ్డి మరో అరుదైన విద్యా మైలురాయి అధిగమించారు. ఇప్పటికే డాక్టరేట్లు, పీజీలు, డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్ కోర్సులు అన్నీ కలిసి 73 పూర్తిచేయగా, తాజాగా ఈసెమి స్టరుతో మరో 16 కోర్సులు పూర్తిచేయడంతో 89కు చేరుకున్నాయి. ప్రస్తుతం ఆయన వయస్సు 71 సంవత్సరాలు అఫీషియల్‌గా 73. ఈ వయస్సులో కూడా ఆయన నిత్య విద్యార్థిగా డిగ్రీల మీద డిగ్రీలు, సర్టిఫికెట్ కోర్సుల మీద సర్టిఫికెట్ కోర్సులు పూర్తిచేయడం సామాన్య విషయం కాదు. ఒక పక్క వైద్య వృత్తిలో ఉంటూ సైకియాట్రీ, సైకాలజీ, ఇంజనీరింగ్, మేనేజ్మెంట్, న్యాయశాస్త్రం, ఎడ్యుకేషన్, ఆంగ్లసాహిత్యం, లైబ్రరీ సైన్స్, యోగా థెరపీ, జర్నలిజం, కామర్స్, పొలిటికల్ సైన్స్ ఇలా అనేక విభాగాలలో, విశేషాధ్యయనం ద్వారా సంపాదించిన మొత్తం డాక్టరేట్లు, పీజీలు, డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్ కోర్సులు కలిసి 89 పూర్తిచేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. స్థానిక దానవాయిపేటలోని మానస హాస్పిటల్ పైన సోమవారం ఉదయం జిఎస్ ఎల్ వైద్య సంస్థల అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు, ఐ ఎం ఏ నగర కార్యదర్శి డాక్టర్ దాట్ల సతీష్ రాజు, ఆర్ ఎస్ ఎస్ ప్రాంత కార్యకారిణి ఓలేటి సత్యనారాయణ, పివిఎస్ కృష్ణారావులతో కల్సి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డాక్టర్ రామారెడ్డి మాట్లాడారు. చదువు అనేది తన జీవితంలో భాగంగా మారిపోయిందన్నారు. అందుకే వచ్చే సెమిష్టర్ లో మరో 16 కోర్సులు పూర్తి చేస్తానని ఆయన ప్రకటించారు. దాంతో సెంచరీ దాటుతుందన్నారు. జనవరి- జూన్ 2026 సెమిస్టర్ విద్యా విజయాలను డాక్టర్ రామారెడ్డి వివరిస్తూ, మొత్తం 16 నప్టల్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. అందులో 12 కోర్సుల్లో టాపర్‌గా వచ్చినట్లు ఆయన ఆనందం వ్యక్తంచేసారు. 10 కోర్సుల్లో ఎలైట్ ప్లస్ గోల్డ్ అంటే పరమ విశిష్ట శ్రేణిలో ఉత్తీర్ణత సాధించగా, 6 కోర్సుల్లో ఎలైట్ ప్లస్ సిల్వర్ అంటే విశిష్ట శ్రేణిలో ఉత్తీర్ణత లభించిందని ఆయన చెప్పారు. ఇప్పటికే మూడు సార్లు మెగాస్టార్ అర్హత లభించగా, తాజాగా ఫలితాలతో నాలుగో సారి మెగాస్టార్ అర్హత వచ్చిందని, ఇది అరుదైన ఫోర్ ఫీట్ గా ఆయన పేర్కొన్నారు ఆయన తెలిపారు.అలాగే ఈ సెమిస్టర్లో పూర్తి చేసిన 16 ఎన్పి టెల్ కోర్సుల విషయానికీ వస్తే, కాన్పూర్, ఖరగపూర్ ఐఐటీల నుంచి మూడేసి కోర్సులు, రూర్కేలా, గువహతి ఐఐటీల నుంచి రెండేసి కోర్సులు పూర్తిచేయగా, మిగిలిన ఆరు కోర్సులు మద్రాస్ ఐఐటీ నుంచి పూర్తిచేసినట్లు డాక్టర్ రామారెడ్డి వివరించారు. ఐఐటీ అంటేనే కఠినమైన ఆన్లైన్ కోర్సులు, పరీక్షలుగా డాక్టర్ రామారెడ్డి పేర్కొన్నారు. రికార్డుల కోసమో, మరొకటి కోసమో కాకుండా చదువు అనేది తన జీవితంలో నిత్యభాగంగా చేసుకున్నానని డాక్టర్ రామారెడ్డి స్పష్టం చేసారు. మానసిక వైద్యునిగా ఒక లక్షా 47వేల 250మంది పేషేంట్లకు వైద్యం చేసానని, దాదాపు ఒక లక్షా 50వేల కుటుంబాలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. డాక్టర్ గన్ని భాస్కరరావు మాట్లాడుతూ సంస్కృతిక నగరమైన రాజమహేంద్రవరంలో 6లక్షల జనాభాకే కాకుండా దేశంలో 140కోట్లు, ప్రపంచంలో 750కోట్ల జనాభాకు డాక్టర్ రామారెడ్డి ఒక దిక్సూచిగా అభివర్ణించారు. సరస్వతి ఘాట్ లో డాక్టర్ రామారెడ్డి పేరు ఉండేలా చేస్తే ఎందరొకో స్ఫూర్తిగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ రామారెడ్డి 70 ఏళ్ల వయస్సు దాటిన తరువాత కూడా ఇంతటి తీవ్ర అధ్యయనం చేయడం అరుదైన విషయమే కాదు ఒక అద్భుతమని పేర్కొన్నారు.మాజీ ఎంపీ జివి హర్షకుమార్ మాట్లాడుతూ డాక్టర్ రామారెడ్డి ఈ నగరానికి మణిహారం లాంటివారని పేర్కొన్నారు. డాక్టర్ సతీష్ రాజు మాట్లాడుతూ డాక్టర్ రామారెడ్డి వైద్యులందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.


# సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేశారు : ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం సాధ్యం కానీ హామీలిచ్చి అందలం ఎక్కిందని రాష్ట్ర సబ్ ఆర్డినేటరీ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ, మండపేట వైసిపి ఇన్ ఛార్జ్ తోట త్రిమూర్తులు అన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెంపు ను నిరసిస్తూ టౌన్ వైసీపీ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ నేతృత్వంలో సోమవారం ధర్నా, నిరసన ప్రదర్శన, మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తొలుత మండపేట విజయలక్ష్మి నగర్ లోని వైసీపీ కార్యాలయం నుండి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నాయకత్వం లో నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న వైసిపి క్యాడర్ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కలవపువ్వు సెంటర్, కెపి రోడ్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం కు చేరుకున్నారు. అక్కడ ధర్నా, నిరసన ప్రదర్శన నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తహసీల్దార్ మెహర్ బాబా కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మీడియా తో మాట్లాడారు. హామీలు గాలికి వదిలేసిన ప్రభుత్వాన్ని నిలదీశారు.మోసం చేయడంలో చంద్రబాబు సిద్ధహస్తుడని విమర్శించారు.ప్రజలను మోసం చేయడంలో దిట్టగా అభివర్ణించారు. ప్రజల పక్షాన తమ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ప్రశ్నించే ప్రతిపక్ష స్థానం లో ఉండి ప్రజలకు కూటమి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు ఒక్క రూపాయి కూడా నష్ట పరిహారం ఈ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు.గతంలో వైసీపీ అధికారం లో ఉండగా జగన్ రైతులకు పంట నష్టం తక్షణమే ఇచ్చేవారన్నారు. అంతర్జాతీయం సంక్షోభం తో క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగినప్పటికీ కేంద్రం

**పెట్రోల్ డీజిల్ ధరలపై ధర్నా, నిరసన ప్రదర్శన**



డీజిల్,పెట్రోల్ ధరలు పెంచిందని ఈ క్రమంలో రాష్ట్ర పభుత్వం వసూలు చేసే పన్నులు మినహించుకుంటే ప్రజలపై ఇంధన భారం పడేది కాదన్నారు. ఆక్వా రైతులు కుదేల్ అయ్యారని పేర్కొన్నారు. వారికి డీజిల్, పవర్ సబ్సిడీ పై ఇస్తామని హామీ ఇచ్చారు. అది కూడా తుంగలో తొక్కిందన్నారు. ఇన్పుట్ సబ్సిడీ జగన్ ఇచ్చేవారు. ఇన్సూరెన్స్ వైసిపి ప్రభుత్వం చెల్లించిందన్నారు. మండపేట నియోజకవర్గం లో వైసీపీ నాయకులు కార్యకర్తల నుండి ఈ ఆందోళన కార్యక్రమాన్ని విశేష స్పందన లభించిందని పేర్కొన్నారు. వైసీపీ రాష్ట్ర నాయకత్వం, మాజీ ముఖ్య మంత్రి జగన్ పిలుపు మేరకు పెద్ద ఎత్తునా తరలివచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభి రామయ్య, కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షుడు జిన్నూరి సాయి బాబా,మాజీ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, జిల్లా ఉపాధ్యక్షులు పిల్లా వీరబాబు, రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రటరీలు కుడిపూడి రాంబాబు, మేడిశెట్టి దుర్గారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీలు వల్లూరు రామకృష్ణ, నియోజకవర్గ పరిశీలకులు ఒంటెద్దు వెంకన్న నాయుడు, కపిలేశ్వరం ఎంపీపీజిత్తుగ వెంకటలక్ష్మి, జడ్పీటీసీ పుట్టపూడి సత్యనారాయణ మూర్తి, మండల కన్వీనర్స్ అడబాల బాబ్జి, గూటం సత్యనారాయణ, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి కొవ్వూరు త్రినాథ్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు సిరిపురం శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పలివెల, సుధాకర్, మాజీ సర్పంచ్ పెదపాటి సత్యనారాయణ మూర్తి, గారపాటి అశోక్ కుమార్, పొతంశెట్టి ప్రసాద్, వాసిరెడ్డి అర్జున్, సన్మాల ధనరాజు, జొన్నపల్లి సత్తిబాబు, వనుము నారాయణ, పెంకే వెంకట రావు, పోతుల ప్రసాద్, శ్రీ శ్రీ, సురేష్, కొప్పిరెడ్డి ప్రసాద్ , ఆలీఖాన్ బాబా, మారిన సత్యనారాయణ, కవల శ్రీను, కొప్పిశెట్టి రామకిషోర్, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు అబ్బారెడ్డి వీర్రాజు, జిల్లా కార్యదర్శి టేకుముడి శ్రీనువాసు, తాతపూడి సుబ్రమణ్యం, పలివెల రామకృష్ణ, చింతా సుబ్బారెడ్డి, పోతంశెట్టి సాయిరాం మోహన్ రెడ్డి, పోతంశెట్టి సత్యనారాయణ రెడ్డి, పాలిక శ్రీను, రాధాకృష్ణ, సూరంపూడి సత్యప్రసాద్ సలాది వీరబాబు, సుదర్శన్, ఉంద్రాజవరపు అర్జున్, సయ్యద్ రబ్బానీ, ముక్కా దళియ్యా, పోలమల సత్తిబాబు, పాలపర్తి ప్రవీణ్, ఓగిరాల దేవి , సాధనాల శివ భగవాన్, యారమటి వెంకన్న బాబు, సయ్యద్ రబ్బానీ,మండపేట నియోజకవర్గానికి చెందిన అన్ని గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ వార్డ్ మెంబర్స్, మాజీ కౌన్సిలర్ అన్ని విభాగాలకు చెందిన నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ప్రజా సమస్యల అర్జీలపై

# ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో స్వీకరించిన ప్రతి అర్జీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారుల నుంచి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నైధ్యా దేవి, డీఆర్వో వి.సుబ్బారావు, ఆర్డీవో మమ్మీలు కలిసి సుమారు 215 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపి సంతృప్తి స్థాయిని నూటికి నూరు శాతం చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చే ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారించాలని, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్దేశిత గడువులోగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా చూడాలని, అర్జీదారులకు సకాలంలో సమాచారం అందిస్తూ పారదర్శకత పాటించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ నైధ్యా దేవి మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న అర్జీల పరిష్కారంలో హేతుబద్ధత ఉండాలని తెలిపారు. అర్జీలను సమగ్రంగా పరిశీలించి, వాటికి తగిన పరిష్కార మార్గాలను త్వరితగతిన చూపాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, సమర్థత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి అర్జీని బాధ్యతగా తీసుకుని నిర్దిష్ట కాల పరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు సకాలంలో సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ డి.రాంబాబు, డీఎల్డీవోలు రాజేశ్వరరావు, వేణుగోపాల్, కలెక్టరేట్ పరిపాలన అధికారి కాశీ విశ్వేశ్వరరావు, వికాస జిల్లా మేనేజర్ జి. రమేష్ తదితర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా వన్ నేషన్ - వన్ ఎలక్షన్‌పై

# జేపీసీ అధ్యయన పర్యటన

## బెంగళూరులో జేపీసీ సమావేశాల్లో పాల్గొన్న ఎంపీ గంటి హరీష్ బాలయోగి



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** వన్ నేషన్ - వన్ ఎలక్షన్ అంశంపై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) అధ్యయన పర్యటనలో భాగంగా బెంగళూరులో రెండో రోజు నిర్వహించిన సమావేశాలు, సంప్రదింపుల కార్యక్రమాల్లో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పాల్గొన్నారు. జేపీసీ ఛైర్మన్ పి.పి. చౌధరి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశాల్లో సమకాలీన ఎన్నికల నిర్వహణకు సంబంధించిన రాజ్యాంగ, న్యాయపరమైన అంశాలపై విస్తృత స్థాయిలో చర్చలు జరిగాయి. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే విధానంపై ఉన్న అవకాశాలు, సవాళ్లు, పరిపాలనా పరమైన అంశాలు, ఎన్నికల వ్యవస్థపై కలిగే ప్రభావాలపై కమిటీ సభ్యులు వివిధ వర్గాల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్ర శాసనసభ సభ్యులు, రాష్ట్ర రాజకీయ కార్యనిర్వాహక వర్గ ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు, కర్ణాటక బార్ కౌన్సిల్ ప్రతినిధులతో కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. "వన్ నేషన్ - వన్ ఎలక్షన్" అమలుకు సంబంధించిన చట్టపరమైన అంశాలు, రాజ్యాంగ సవరణల అవసరం, ఎన్నికల నిర్వహణలో వచ్చే మార్పులపై విస్తృత చర్చలు జరిగాయి. అలాగే దేశవ్యాప్తంగా జరుగుతున్న సంప్రదింపుల ప్రక్రియలో భాగంగా బెంగళూరుకు చెందిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో కూడా కమిటీ చర్చలు నిర్వహించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల నిర్వహణ విధానంలో మార్పులు తీసుకురావాలంటే ప్రజాభిప్రాయం, రాజకీయ పక్షాల అభిప్రాయాలు, న్యాయ నిపుణుల సూచనలు కీలకమని సమావేశాల్లో అభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలిసింది. దేశ ఎన్నికల వ్యవస్థపై దీర్ఘకాలిక ప్రభావం చూపగల ఈ కీలక అంశంపై అన్ని వర్గాల అభిప్రాయాలను సమగ్రంగా సేకరిస్తూ జాయింట్ పార్లమెంటరీ కమిటీ తన అధ్యయనాన్ని కొనసాగిస్తోంది. అధ్యయన పర్యటనలో భాగంగా దేశంలోని పలు రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కమిటీ పరిశీలనలు చేపడుతోంది.

# ప్రజల సమస్యలపై వైసీపీ పోరాటం చేస్తూనే ఉంటుంది : జగ్గిరెడ్డి

## పెట్రోల్, డీజిల్ ధరలపై కొత్తపేట నియోజకవర్గంలో వినూత్న నిరసన



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రిక్షాపై బైక్ ఎక్కించి ఆర్‌డిఓ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ప్రజలపై పెరుగుతున్న భారం తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ నేతలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో కొత్తపేట గ్రామంలో ఉన్న బంక్ వద్ద పెట్రోల్ మరియు డీజిల్ ధరల పెరుగుదలను నిరసిస్తూ వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల కారణంగా నిత్యావసర ధరలు అమాంతం పెరిగిపోతూ సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అక్కడి నుండి కొత్తపేట ఆర్‌డీవో కార్యాలయం వరకు జగ్గిరెడ్డి ఒక రిక్షాపై మోటార్ సైకిల్‌ను ఎక్కించి స్వయంగా రిక్షా తొక్కుతూ వినూత్న ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరుతూ ఆర్‌డీవో కి వినతిపత్రం అందజేశారు. ప్రజల సమస్యలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పోరాటం చేస్తూనే ఉంటుందని జగ్గిరెడ్డి స్పష్టం చేశారు.

కూతురి పెళ్లి కోసం దాచుకున్న

# రూ.2.50 లక్షలు స్వాహా చేసిన పోస్టుమాస్టర్!



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కూతురి పెళ్లి కోసం ఒక పేద మహిళ రెక్కలు ముక్కలు చేసుకుని దాచుకున్న రూ.2,50,000ల పొదుపు సొమ్మును పోస్టుమాస్టర్ మోసపూరితంగా స్వాహా చేసిన ఘటన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడిలంక గ్రామంలో వెలుగుచూసింది. బాధితురాలు ఇంజేటి అర్జమ్మ తెలిపిన వివరాల ప్రకారం, గోడిలంక గ్రామానికి చెందిన ఆమె భర్త సత్యనారాయణ కొంతకాలం క్రితం మరణించారు. నిరుపేదరాలైన అర్జమ్మ తన కుమార్తె వివాహం నిమిత్తం ప్రతిరోజూ కూలి పనులకు వెళ్తూ, కష్టపడి సంపాదించిన డబ్బును కుమార్తె పేరిట స్థానిక సబ్ పోస్టాఫీసులో పొదుపు చేస్తూ వచ్చారు. ప్రతి సంవత్సరం ఖాతా పుస్తకంలో వడ్డీ నమోదు చేయించి తెస్తానని నమ్మబలికి, స్థానిక పోస్టుమాస్టర్ వాసర్ల వెంకటేశ్వరరావు తన అన్నయ్య కుమారుడిని అర్జమ్మ ఇంటికి పంపించి పాస్ పుస్తకాలు తెప్పించుకునేవారని బాధితురాలు తెలిపారు. ఆ సమయంలో అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని ఖాళీ వోచర్లపై బాధితురాలి కుమార్తె చేత సంతకాలు చేయించుకున్నారని ఆరోపించారు. ఇటీవల కుమార్తె వివాహం నిశ్చయమై, పెళ్లి ముహూర్తాలు కూడా పెట్టుకోవడంతో ఖర్చుల నిమిత్తం డబ్బులు ఉపసంహరించుకోవడానికి అర్జమ్మ తన కుమార్తెతో కలిసి పోస్టాఫీసుకు వెళ్లారు. పెద్ద మొత్తం కావడంతో హెడ్ పోస్టాఫీసు నుండి రావాలని, రేపు రండి, ఎల్లుండి రండి అంటూ పోస్టుమాస్టర్ కొన్ని రోజులు తిప్పించుకున్నారని తెలిపారు. చివరికి గట్టిగా నిలదీయగా ఆ డబ్బును గతంలోనే రెండు మూడు దఫాలుగా ఉపసంహరించుకున్నారని, సంబంధిత ఖాతా 2024లోనే మూసివేశారని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు బాధితురాలు వాపోయారు. కష్టార్జితం పోయిందని ఆందోళనతో గట్టిగా అడగగా, "నీకు దిక్కున్న చోట చెప్పుకో, నన్ను ఎవరూ ఏమీ చేయలేరు" అంటూ పోస్టుమాస్టర్ బెదిరింపులకు దిగినట్లు ఆరోపించారు. పెళ్లి సమయం దగ్గర పడుతుండటంతో కన్నీరుమున్నీరవుతున్న బాధితురాలు, గ్రామ పెద్దల సూచన మేరకు అమలాపురం హెడ్ పోస్టాఫీసులో రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి న్యాయం జరగలేదని తెలిపారు. పోస్టాఫీసు అధికారుల నుండి స్పందన లేకపోవడంతో బాధితురాలు ఇంజేటి అర్జమ్మ సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రత్యేక అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తన కుమార్తె పెళ్లి ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని, జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి సంబంధిత పోస్టుమాస్టర్ వాసర్ల వెంకటేశ్వరరావుపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే తన కష్టార్జితం రూ.2,50,000లు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని ఆమె వేడుకున్నారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు

# మంత్రి సుభాష్ మానవతా అండ

### చీడిగ గ్రామంలో రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం పంపిణీ



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలం కొవ్వూరు సమీప బైపాస్ రోడ్డులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఐదుగురు మహిళా ఉపాధి శ్రామికుల కుటుంబాలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. కష్టకాలంలో ఉన్న ఆ నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ (ఎస్ఏఎఫ్), సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొత్తం రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. అమరావతి నుంచి వీడియో కాల్ ద్వారా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడిన వాసంశెట్టి సుభాష్ వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ప్రతి కుటుంబానికి వ్యక్తిగత సహాయం అందించడంతో పాటు ప్రభుత్వపరంగా కూడా పూర్తి సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా ఎస్ఏఎఫ్ ద్వారా నలుగురు మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున రూ.2 లక్షలు మరో దళిత మహిళ కుటుంబానికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు కూటమి నాయకులు నురుకుర్తి వెంకటేశ్వరరావు, చొల్లంగి వేణుగోపాల్, గుత్తుల శ్రీనివాస్, యనమదల రవి, కడలి శివ, టేకుమూడి శ్రీనివాస్, కొండా వినాయక్, గీసాల శ్రీనివాస్, వాసంశెట్టి భీమరాజు, వాసంశెట్టి అంజిబాబు, అనసూరి సతీష్, వి. మహేష్ తదితరులు నేరుగా చీడిగ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించి ఈ నగదును అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పొట్టకూటి కోసం ఉపాధి పనులకు వెళ్లిన నిరుపేద మహిళలు లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి బలికావడం అత్యంత హృదయ విదారకమని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుండే ఎస్ఏఎఫ్ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ కష్ట కాలంలో ప్రజల పక్షాన నిలిచి మానవత్వం చాటుకున్నాయని కొనియాడారు. విపత్కర పరిస్థితుల్లో తమకు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నందుకు బాధిత కుటుంబ సభ్యులు మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు.

ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో

# ప్రపంచ రక్తపోటు దినోత్సవ అవగాహన ర్యాలీ



**ద్రాక్షారామ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రజలకు, పోలీస్ సిబ్బందికి రక్తపోటుపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ రత్నసుధ, డాక్టర్ సందీప్ నేతృత్వంలో సిబ్బంది ద్రాక్షారామలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక జీవనశైలి, మానసిక ఒత్తిడి, తప్పుడు ఆహారపు అలవాట్ల కారణంగా రక్తపోటు (బీపీ) సమస్య వేగంగా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్రమైన తలనొప్పి, అలసట, కంటిచూపు మసకబారడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి రక్తపోటు ప్రధాన లక్షణాలని వివరించారు. సరైన సమయంలో దీనిని గుర్తించకపోతే గుండె జబ్బులు, పక్షవాతం వంటి ప్రమాదకర పరిస్థితులకు దారితీస్తుందని హెచ్చరించారు. రక్తపోటు బారిన పడకుండా ఉండాలంటే ఆహారంలో ఉప్పు వాడకం తగ్గించాలని నిత్యం యోగా ధ్యానం (మెడిటేషన్) వంటివి చేయడం ద్వారా ఒత్తిడిని దూరం చేసుకుని రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చని అవగాహన కల్పించారు.

**పోలీస్ స్టేషన్‌లో వైద్య పరీక్షలు:**

నిరంతరం విధుల్లో ఉంటూ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొనే పోలీస్ సిబ్బంది కోసం ద్రాక్షారామ పోలీస్ స్టేషన్‌ను వైద్య బృందం సందర్శించింది. అక్కడ ఉన్న పోలీస్ సిబ్బందికి రక్తపోటుపై అవగాహన కల్పించడంతో పాటు వారికి ప్రత్యేకంగా బీపీ పరీక్షలు నిర్వహించి తగిన జాగ్రత్తలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, వరలక్ష్మి, జానికమ్మలతో పాటు హెల్త్ అసిస్టెంట్లు త్రిమూర్తులు, రాంబాబు, ఏసుబాబు, శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్రోల్ ధరలు పెంపు కేంద్ర పరిధిలోనిది



### వైసీపీ ది పబ్లిసిటీ స్టంట్ : టీడీపీ నాయకులు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పెట్రోల్ ధరలు పెంచడం తగ్గించడం కేంద్ర పరిధిలోని అని గతంలో మీరే సెలవిచ్చారు ఇప్పుడేమో చంద్రబాబు, రాష్ట్ర ప్రభుత్వం పెంపుదలకు కారణం అంటూ ఆందోళన చేస్తున్నారు.వైసీపీ నేతలకు రోజుకో రకంగా మాట్లాడడం అలవాటయింది. పెట్రోల్ ధరలు ఒక ఏపీలోనే కాదు, దేశవ్యాప్తంగా పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ సంక్షోభం ఏర్పడింది. యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో పెట్రోలుకు డిమాండ్ పెరిగింది.పలు దేశాలు ముందుగానే ధరలు పెంచాయి. ఇండియాలో ఇప్పటివరకు ధరల పెంచలేదంటే ఒక కేంద్ర ప్రభుత్వం సమస్యను ముందుగానే గుర్తించింది. పొదుపు మంత్రం పాటించాలని ప్రజలను కోరింది. తప్పనిసరి పరిస్థితుల్లో ధరల పెంపు నిర్ణయం జరిగింది. వైఎస్సార్ పార్టీ రాజకీయ కారణాలతోనే, పబ్లిసిటీ కోసం పెట్రోల్ ధరలు పెంపు పేరుతో ప్రజల దృష్టి ఆకర్షించడానికి చేస్తున్న ప్రయత్నమే నేడు ఆ పార్టీ చేపట్టిన కార్యక్రమం అని గనిశెట్టి వీరేష్.కొత్తపేట మండలం టిడిపి పార్టీ అధ్యక్షుడు కడలి భీమేశ్వరరావు, కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఇళ్ళ రాము, కొత్తపేట మండల తెలుగు యువత అధ్యక్షుడు బూల మనోహర్, కొత్తపేట మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చిత్రపు ఆనంద్, ఎంపీటీసీ సభ్యులు. తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

# ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు అమూజురు విద్యార్థులు ఎంపిక



**కె.గంగవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమూజురు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఏపీ రెసిడెన్షియల్ (గురుకుల) పాఠశాలల్లో సీట్లు సాధించారు. పాఠశాలకు చెందిన కె. వినయ్ భూపతిపాలెం గురుకుల పాఠశాలలో సీహెచ్. సంధ్య తుని గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులను మండల విద్యాశాఖాధికారులు (ఎంఈవో-1) ఎ. నాగరాజు, (ఎంఈవో-2) సీహెచ్. ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్. శ్రీను, స్థానిక సర్పంచ్ ఎన్.కల్యాణి శ్రీనివాసు, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ మరియు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# పెరిగిన ఇంధన ధరలపై వైసీపీ నిరసన

### రామచంద్రపురంలో ఆర్డీఓకు వినతిపత్రం సమర్పణ




**రామచంద్రపురం, విశ్వ వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా రామచంద్రపురం పట్టణ పార్టీ కార్యాలయం నుండి రెవెన్యూ డివిజనల్ కార్యాలయం (ఆర్డీఓ) వరకు భారీ ర్యాలీ నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గ ఇంచార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పిల్లి సూర్య ప్రకాష్ మీడియాతో మాట్లాడుతూ పెరిగిన ఇంధన ధరల వల్ల సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులు, ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించడం ద్వారా సామాన్యులకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనపై రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ స్పందిస్తూ ప్రభుత్వాలు ప్రజలపై అదనపు భారం మోపకుండా తక్షణమే ధరలను నియంత్రించాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచి పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# రిక్షా తొక్కడం కాదు పరిస్థితులను అవగతం చేసుకోవాలి

### పెట్రోల్ ధరలు చంద్రబాబు, పవన్, లోకేష్ పెంచింది కాదు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పెట్రోల్ ధరలు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ నారా లోకేష్ పెంచింది కాదు.పెట్రోల్ ధరలు ఒక ఏపీలోనే కాదు దేశవ్యాప్తంగా పెరిగాయి. దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ సంక్షేమం ఏర్పడింది. యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ప్రపంచంలోనే పెట్రోలు ధరలు పెరిగాయి. ప్రపంచంలో కొన్ని దేశాలు ముందుగానే ధరలు పెంచాయి. మన దేశంలో ఆచితూచి నిర్ణయం తీసుకుని ధరలు పెంచడం జరిగింది. ప్రతిపక్ష పార్టీ ప్రజా సమస్యలపై పోరాడాలి అది ప్రతిపక్ష పాత్ర. అదేవిధంగా పరిస్థితులను అవగాహన చేసుకుని స్పందించాలి. స్వార్థపూరిత రాజకీయాలు ఎప్పుడు చెల్లుబాటు కావు. రిక్షా తొక్కితే చెమటలు మాత్రమే పడతాయి. ధరలు తగ్గవు. ప్రజాదరణ పొందలేరు.పెట్రో ధరలు ఎందుకు పెరిగాయన్నది ప్రజలకు అన్ని విషయాలు తెలుసు.కనుక ప్రతిపక్ష వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షులు వారు పరిస్థితులను అవగతం చేసుకొని రిక్షాలు తొక్కిన ఉద్యమాలు చేసిన ప్రజలు హర్షించే విధంగా చేస్తే బాగుంటుంది మొదటి రెండేళ్లలోనే లీటరు పెట్రోల్ పై రూ.41 పెంచిన జగన్ రెడ్డి.అదే రెండేళ్లలో కూటమి ప్రభుత్వం కేవలం 3 రూపాయలు. అది కూడా యుద్ధం కారణంగా పెంచితే డ్రామాలు ఆడుతున్నాడని గుబ్బల మూర్తి అన్నారు.

# 26, 27, 28 తేదీలలో సువార్త స్వస్థత మహోత్సవాలు



### క్రైస్తవులందరూ పాల్గొనాలని ఆహ్వానం

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేటలోని కల్వరి క్రైస్తవ ప్రార్థన మందిరం ఆలయ ప్రాంగణంలో ఈ నెల 26, 27, 28 తేదీలలో (మంగళవారం, బుధవారం, గురువారం) ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుండి ఆత్మీయ ప్రార్థనా పండుగలు సువార్త, స్వస్థత మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు బిషప్ జె.జార్జి పాప్ తెలిపారు. ఈ మహాసభలకు మండలంలోని క్రైస్తవ విశ్వాసులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని దేవుని ఆశీర్వాదాలు పొందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం కల్వరి క్రైస్తవ ప్రార్థన మందిరంలో మండల యూపీఎఫ్ అధ్యక్షులు రెవ. డాక్టర్ జె .విక్టర్ కుమార్ అధ్యక్షతన ప్రత్యేక సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ సంఘాల దైవజనులు, బెథేస్తా ప్రేయర్ టీం, జేసీఎస్ ప్రేయర్ టీం సభ్యులు పాల్గొని మహోత్సవాల విజయవంతం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సభా ప్రాంగణాన్ని సందర్శించి, ఆ ప్రదేశమంతటా తైలాభిషేక ప్రార్థనలు నిర్వహించి దేవుని కృప, శాంతి, ఆశీర్వాదాలు ఈ మహోత్సవాలపై ఉండాలని ప్రార్థించారు. ఈ ఆత్మీయ మహాసభల ద్వారా అనేక మంది విశ్వాసులు ఆత్మీయ బలపాటు, స్వస్థతలు మరియు దేవుని ఆశీర్వాదాలు పొందుతారని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యుపిఎఫ్ జోన్ నాయకులు పాస్టర్ బి. హోసన్న , బెతేస్తా ప్రేయర్ టీం వ్యవస్థాపకులు పాస్టర్ రత్నం రాజు, పాస్టర్ నరసరాజు, పాస్టర్ ఎల్ జోసెఫ్ , పాస్టర్ సురేష్, క్రైస్తవ నాయకులు డాక్టర్ సిహెచ్ జాన్ మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పుష్పోత్సవం



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలో చింతలూరు శ్రీ పార్వతీ సమేత పృథ్వీశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి పుష్పోత్సవం కార్యక్రమాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు. వివిధ పుష్పాలతో ఆలయాన్ని అలకరించి స్వామి,అమ్మవార్లకు ఊయల సేవ నిర్వహించారు. పలురకాల పండ్లు, స్వీట్లు నివేదన చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు పాలు సరఫరాలో తీవ్ర జాప్యం...!

- బకాయిలు చెల్లించని ప్రభుత్వం
- తాత్కాలికంగా నిలిచి ఆపై పునరుద్ధరణ
- మేలో 15 రోజుల పాటు సరఫరాలో జాప్యం
- అన్ని అంగన్వాడీ కేంద్రాలకు పూర్తిగా అందని వైనం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత దేశంలో పిల్లలు, తల్లుల ఆరోగ్యం, పోషకాహారాన్ని మెరుగు పరచడానికి భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమాల్లో ఒకటైన సమగ్ర మాతా శిశు అభివృద్ధి సంస్థ (ఐసిడిఎస్ - ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్)కు నెల వారీ ప్రభుత్వం అందించే పాల సరఫరాలో తరచుగా తీవ్ర జాప్యం జరుగుతోంది. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించే ఉద్దేశంతో ప్రభుత్వం పాలను సరఫరా చేస్తుంది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం 70 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిధులనూ వెచ్చిస్తున్నాయి. అయినప్పటికీ కూడా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలకు పాల సరఫరా సక్రమంగా జరగడం లేదు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని 28 జిల్లాల వ్యాప్తంగా ఉన్న 257 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 55,607 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 54,920 ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు, 6,837 వరకు మినీ అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ 55,607 అంగన్వాడీ కేంద్రాల్లోనూ 6.50,000 మంది గర్భిణులు, బాలింతలు, 23,00,000 మంది చిన్నారులు ఉన్నారు. ప్రీస్కూల్ పిల్లలకు 100 మి.లీ. చొప్పున రోజూ అంగన్వాడీ కేంద్రాల్లోనే పాలు ఇవ్వాలి. 3-6 ఏళ్ల పిల్లలకు 100 మి.లీ., గర్భిణులు, బాలింతలకు 200 మి.లీ. చొప్పున అందించాలి. టేక్ హోం రేషన్ విధానంలో ఇంటికి పాలను తీసుకుని వెళ్లే గర్భిణులు, బాలింతలకు నెల మొత్తం మీద 6 లీటర్ల పాలను నెల మొదటి 15 రోజుల్లోనూ 3 లీటర్లు చొప్పున, మిగతా 3 లీటర్లనూ మిగతా పక్షం మొదటి రోజుల్లోనూ అందించాలి. ఇందుకుగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 55,607 అంగన్వాడీ కేంద్రాలకూ కలిపి నెలకు సుమారు కోటి లీటర్ల పాలు కావాలి. ఈ పాలను సక్రమంగా సరఫరా చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 257 ప్రాజెక్టులకు సంబంధించి గుత్తేదారుల నిర్వహణలో 189 పాల స్టాక్




పాయింట్లు ఉన్నాయి. వీటికి ప్రతీ నెలా ఇండెంట్ ప్రకారం కర్ణాటక రాష్ట్రంలోని కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ నుంచి పాలు ఉత్పత్తి కావాలి. ఈ 189 పాల స్టాక్ పాయింట్ల నుంచే నెలకు సంబంధించిన మొత్తం ఇండెంట్ పాలనూ ప్రతీ నెలా 25 లోపునే రెండు విడతలుగా అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా కావాలి. ఈ కేంద్రాల్లో రోజూ పిల్లలకు పాలు అందించడం తోపాటు నెలలో రెండు సార్లు టేక్ హోం రేషన్ విధానంలో లబ్దిదారులకు పాల టెట్రా ప్యాకెట్లను పంపిణీ చేయాలి. అయితే జిల్లాల పరిధిలో పాలు సక్రమంగా సరఫరా కావడం లేదు. కొన్ని అంగన్వాడీ కేంద్రాలకు పాలు పూర్తిగా అందితే మరికొన్ని కేంద్రాలకు అసలు చేరడం లేదు. కొన్ని కేంద్రాలకు ఒక విడతతోనే సరిపెట్టేస్తున్నారు. కొన్నిచోట్ల నెల మొత్తం అందడం లేదు. కొన్ని చోట్ల నెల మొత్తంగా పాలు ఎప్పుడు వస్తాయో, అసలు వస్తాయో రావో కూడా చెప్పలేని పరిస్థితి ఉంది. సరఫరా కాని కొన్నిచోట్ల పసివాళ్లకు పాలు ఇవ్వకుండానే ఇంటికి పంపిస్తున్నారు. 3-6 ఏళ్ల పిల్లలకు, గర్భిణులు, బాలింతలకు ఇంటికే పాల ప్యాకెట్ల పంపిణీలోనూ జాప్యమేర్పడుతోంది. కొన్ని ప్రభుత్వాల పాలనా కాలం నుంచీ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. పాల సరఫరాపై అదిగో ఇదిగో అంటూనే అధికారులు కాలం గడిపేస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు పాలు సరఫరాలో జాప్యం జరగడానికి ప్రధానంగా డెయిరీల వద్ద సరిపడునన్ని నిల్వలు లేకపోవడం. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో కోట్లాది రూపాయల బకాయిలు ఉంది. బకాయిలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం చెల్లించడం లేదు. పైగా పెట్టుబడి ఖర్చులు, ఇంధన ధరలు పెరిగి పోవడంతో కర్ణాటకలోని పాల యూనియన్లు నష్టాల్లో కూరుకు పోయాయి.

**మొత్తం పాలను పూర్తిగా పంపిణీ చేస్తాం... ఐసిడిఎస్ సిడిపీఓ.**

**ఈ దఫా పాల సరఫరాలో జాప్యం జరిగిన విషయం వాస్తవమేనని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం, రౌతులపూడి మండలాల శంఖవరం ఐసిడిఎస్ సిడిపీఓ పర్వత వెంకటలక్ష్మి నిర్ధారించారు. తన రెండు మండలాల పరిధిలోని ఒక సెక్టారులోని అంగన్వాడీ కేంద్రాలకు ఇంకా పాలు సరఫరా కావాల్సి ఉందన్నారు. టేక్ హోం రేషన్ విధానంలో నెలలో 15 రోజులకు 1 సారి చొప్పున 2 దఫాలుగా పాలు ఇవ్వాల్సి ఉండగా... ఇప్పటికే 15 రోజులు గడచి పోయినందున ఆ కాలానికి పాలను పంపిణీ చేస్తారని అడిగిన ప్రశ్నకు... జరిగిపోయిన 15 రోజులకు, జరగాల్సిన 15 రోజులకు మొత్తం పాలను పంపిణీ చేస్తామని బదులిచ్చారు. ఐతే బడిలో పిల్లలకు ఇచ్చే మొత్తం పాలను మినహాయించి మిగిలిన పాలను మాత్రమే రెండు దఫాలకూ సర్దుబాటు చేస్తామని "విశ్వం వాయిస్" కు ఆమె వివరణ ఇచ్చారు.**

సామాన్యుల నడ్డి విరుస్తున్న

## ఇంధన భారంపై వైసీపీ నిరసన



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** వైయస్సార్సీపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ డీజిల్ కొరతపై వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు నిరసనలు చేయడం జరిగింది. మాజీ వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ లో భారీ ఎత్తున కాకినాడ రూరల్ కు సంబంధించిన వైఎస్సార్సీపీ క్యాడర్ తో కన్నబాబు గృహం వద్దనుండి సర్పవరం జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పెట్రోల్ డీజిల్పై సర్పవరం జంక్షన్ లోనిరసనలు చేశారు. కన్నబాబు మాట్లాడుతూ ఒక్క మన రాష్ట్రంలో తప్ప మిగతా అన్ని రాష్ట్రాల్లోని పెట్రోల్ డీజిల్ రేట్లు తక్కువగా ఉన్నాయని, తక్షణమే ఈ ప్రభుత్వం ఇంధన భారాలు తగ్గించి సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో

## ఇంద్రపాలెం లాకుల వద్ద కెనాల్ పూడిక తీత

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి పనులతో పాటు రైతులకు పంట నీరు అందే విధంగా కాలవల్లో పూడిక తీత పనులు చేపడుతున్నాం అన్నారు. ఇంద్రపాలెం లాకుల వద్ద నుండి సామర్లకోట కెనాల్ లో పూడిక తీసే పనులను ప్రారంభించామని తెలిపారు. సుమారు 40 లక్షల వ్యయంతో సామర్లకోట మండలం వెంకట కృష్ణ రాయపురం వరకు ఈ పనులు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రో, డీజిల్ ధరలు తగ్గించాలి

**కూటమి ప్రభుత్వ అసమర్థ పాలనకు ఇది నిదర్శనం.. - రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్**
**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కలెక్టరేట్ ముందు వినూత్న నిరసన**
**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వేణు ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం**

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజలపై అదనపు భారం లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, తక్షణం పెరిగిన డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి వేణు ఆధ్వర్యంలో సోమవారం తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్ ముందు ఆటోలను తాళ్లతో లాగుతూ పెట్రో డీజిల్ ధరలకు నిరసనగా వినూత్న నిరసన చేశారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు వేణు, పార్టీ శ్రేణులు సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టరేట్లో అందజేశారు. తక్షణం పెట్రో డీజిల్ ధరలు తగ్గించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా వినతిపత్రం అనంతరం కలెక్టరేట్ వద్ద మీడియాతో జిల్లా పార్టీ అధ్యక్షులు వేణు, పార్లమెంటరీ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలపై భారం పడకుండా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలపై ఉందన్నారు. ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే పెట్రోల్ ధరలు అధికంగా వున్నాయని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాపక్ష పోరాటాన్ని సాగిస్తోందన్నారు. రాష్ట్రంలో పెట్రోల్ భారం వల్ల 3391 కోట్లు అదనపు భారం పడిందన్నారు. మేనిఫెస్టోలో పెట్రోల్ ధరలు తగ్గిస్తామని కూటమి నాయకుల హామీ ఇచ్చారని, ఇప్పుడు అన్నిటినీ గాలికి వదిలేసినట్టే ఈ పెట్రోల్ ధరలు కూడా



గాలికి వదిలేసి సామాన్యుడి నడ్డి విరిచే పరిస్థితి తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్ పై పన్నులు తగ్గిస్తే ధరలన్నీ తగ్గుతాయని చెప్పి ఎలక్షన్లో ఊదరగొట్టిన ఓటమి నాయకులు ఇపుడు చెప్పేదొకటే చేసేదొకటిగా ఉందన్నారు. ప్రజలకు ఇష్టం వచ్చినట్టు హామీలు ఇచ్చేసి ఇప్పుడు చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. ఇటువంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలపై భారం పడకుండా చూడాలి తప్ప గాలికి వదిలేయకూడదన్నారు. తక్షణం పన్నులు తగ్గించి పెట్రో భారం తగ్గేలా చూడాలని ప్రజా పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

మెడికల్ షాపుల బంద్‌కు

## రామచంద్రపురం డ్రగ్ అసోసియేషన్ మద్దతు

**తహసీల్దార్లకు వినతిపత్రాల సమర్పణ**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అఖిల భారత మెడికల్ షాప్స్ బంద్ పిలుపులో భాగంగా ఈనెల 20-05-2026 (బుధవారం) నాడు స్థానిక మెడికల్ షాపుల బంద్‌ను నిర్వహిస్తున్నట్లు రామ చంద్రపురం డ్రగ్ అసోసియేషన్ ప్రకటించింది. ఈ బంద్‌ను విజయవంతం చేసేలా ప్రణాళికలు రూపొందించేందుకు రామచంద్రపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ భవనంలో అసోసియేషన్ సభ్యులు ఒక ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం అనంతరం రామచంద్రపురం తహసీల్దార్ (వీ=ా) గారికి, అలాగే ఖ. గంగవరం మండలం తహసీల్దార్ (వీ=ా) గారికి బంద్‌కు సంబంధించిన వినతిపత్రాలను (మెమోరాండం) అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు పసుపులేటి సత్తిబాబు, నాగిరెడ్డి మురళి, రాజుభవన్ మెడికల్స్ మురళి, జానకిరామ మెడికల్స్ శివ మరియు రామచంద్రపురం డ్రగ్ అసోసియేషన్ సభ్యులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా

## చర్యలు తీసుకోండి

**ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు**



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన కమిటీ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. రైతు సంక్షేమం, మార్కెట్ యార్డు అభివృద్ధి, రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు, కమిటీ సభ్యులకు ఆయన దిశానిర్దేశం చేశారు. మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రభుత్వ పథకాలు మరియు రాయితీలు అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అధికారి జయ వెంకటలక్ష్మి, డైరెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆధార్ కోల్పోతున్న

# ఆదివాసీలను ఆదుకోవాలి

**పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్‌కి**
**వినతి పత్రం అందజేసిన ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు**



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, రంపచోడవరం ఐటీడీఏ గ్రీవెన్స్ నందు పోలవరం జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్ కి ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశామని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా తెల్లని శేఖర్ మాట్లాడుతూ, దేవీ పట్నం మండలం దేవారం గ్రామపంచాయతీ ఐన దేవారం గ్రామస్తులు (1) తెల్లం శ్రీనివాసు దొర,(2) సుండం రాజన్న దొర (3) తెల్లం బాను మూర్తి దొర (4)



కారం రవికుమార్ దొర (5) తెల్లం గౌతమ్ దొర అనివారికి ఆధార్ కార్డులు పనిచేయకపోవడంతో ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అయిన (1) సామాజిక పెన్షన్లు (2) ఆహార భద్రత చట్టం ద్వారా అందించే రేషన్ సరుకులు (3) అన్నదాత సుఖీభవ (4) పీఎం కిషన్ (5) పీఎం జన్మన్ (6) జాతీయ గ్రామీణ ఉపాధి పథకం మొదలైన పథకాలకు అనర్హులుగా ఉన్నారని,ఆదివాసీ ప్రజలు చదువుకోకపోవడం వలన ఆధార్ కార్డులపై సంపూర్ణ అవగాహన కల్పించేవాళ్లు లేకపోవడంతో గతంలో తీసుకున్న ఆధార కార్డు తమ వద్ద ఉంది అనుకుంటున్నారు గాని ప్రభుత్వం తీసుకుంటున్న నిబంధనలకు అనుగుణంగా ఆ ఆధార్ కార్డు కి అప్డేట్ చేయించాలి మరియు ఫోన్ నెంబరు లింక్ చేయించాలి అనేటువంటి అవగాహన లేక ఆదివాసీ ప్రజల ఆధార్ కార్డులు చాలావరకు డెడ్ అయిపోయి ఉన్నాయి అన్నారు. ఈ సమస్య ఒక దేవారం గ్రామ పంచాయతీయే కాకుండా దేవీపట్నం మండలం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ మారుమూల గ్రామాల్లో ఆదివాసీ ప్రజలు ఆధార్ కార్డులు అప్డేట్ లేకపోవడంతో చనిపోయిన కార్డులను ఎక్కడ బతికించుకోవాలో తెలియక సతమతమవుతున్నారన్నారు. ఈ ఆదివాసీ పేద ప్రజలంతా రోజువారి కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఆదివాసీ ప్రజలుఆధార్ కార్డులు ఆధారం కోల్పోయేలా చేయటమంటే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఉల్లంఘన కింద వస్తుందన్నారు. ఈ విషయంపై పోలవరం జిల్లా కలెక్టర్ వారికి ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు తెలియజేయడంతో ఆధార్ హెడ్ ఆఫీస్ యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐఏ) హైదరాబాద్ వారితో మాట్లాడి ఆధార్ కార్డులు తిరిగి పునరుద్ధరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, యలగాడ నాగేశ్వరరావు, సరస్వతి మొదలైన వారు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

మంగళవారం, 19 మే 2026
www.viswamvoice.com





### నా ఇల్లు పడగొట్టిన వారిపై చర్యలు తీసుకొని

# తనకు న్యాయం చెయ్యాలి

- కోరుమామిడిలో ఆందోళన కలిగిస్తున్న భూ ఆక్రమణలు
- అక్రమ కట్టడాలకు అధికారులు అడ్డుకట్ట వేయాలి
- కమ్యూనిటీ స్థలం ఆక్రమణ, వ్యక్తిగత ఇల్లు కూల్చివేతపై వరుస ఫిర్యాదులు
- గతంలోకలెక్టరేట్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఫిర్యాదు
- నిడదవోలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- సోమవారం పీజి ఆర్ఎస్‌లో ఎస్పీకి పిర్యాదు చేసిన చంటిబాబు







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం కోరుమామిడి గ్రామంలో వరుసగా భూ ఆక్రమణలు జరగడం పట్ల బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఒకే గ్రామంలో పక్కపక్కనే ఉన్న ప్రభుత్వ కమ్యూనిటీ స్థలం ఆక్రమణ, వ్యక్తిగత ఇల్లు కూల్చి అక్రమ నిర్మాణం చేపట్టడంపై రెండు వేర్వేరు ఫిర్యాదులు పి జి ఆర్ ఎస్ ఫిర్యాదు చేయడం జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా కొందరు వ్యక్తులు ఇలా అక్రమంగా వ్యవహరించడంపట్ల బాధితులు నిరసన తెలియచేస్తున్నారు. ఇటువంటి అక్రమాలకు అధికారులు అడ్డుకట్ట వేయాలని వారు కోరుతున్నారు.ఒకేచోట పక్కపక్కనే ఉన్న అంబేద్కర్ యువజన సంఘానికి చెందిన కమ్యూనిటీ స్థలం, ఒక ఇల్లు కూడా ఆక్రమణకు గురవడం కలకలం రేపుతోంది. గ్రామంలోని 66వ సర్వే నెంబర్‌లో ఉన్న కమ్యూనిటీ స్థలం, అంబేద్కర్ విగ్రహం ఉన్న ప్రభుత్వ భూమిలో కొంతమంది అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని కోరుమామిడి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు బొమ్మూరులోని కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో గతంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు, ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం చేస్తున్నారని, ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి వద్ద ఎటువంటి టైటిల్ పత్రాలు లేవని,ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమిని కాపాడాలని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదుపై సంఘ సభ్యులు సంతకాలు చేసి ఫోన్ నెంబర్లు జత చేశారు. అలాగే తన ఇల్లు అక్రమంగా కూల్చివేశారని అదే గ్రామానికి చెందిన పాతగోలుసుల చంటిబాబు సోమవారం పిజిఆర్ఎస్‌లో సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ వారికి ఫిర్యాదు చేశారు. తన ఇల్లు కూలగొట్టి ఇంటి స్థలంలో అక్రమ నిర్మాణం చేస్తున్నారంటూ ఆయన ఫిర్యాదు ఇచ్చారు. కోరుమామిడి గ్రామంలో డోర్ నెం. 1-1 ళిసర్వే నెం. 214767000001రిలో పూర్వీకుల నుంచి వస్తున్న ఇల్లు,స్థలం ఉందని తెలిపారు.45 ఏళ్ల క్రితం తన నాన్నమ్మ పాతగోలుసుల మాణిక్యం నిర్మించిన ఇల్లు అదేనని, తన నాన్నమ్మ మరణానంతరం తనకు వారసత్వంగా సంక్రమించిందని పేర్కొన్నారు. కొంతమంది తన ఇంటిని దౌర్జన్యంగా కూల్చివేసి ఆ స్థలంలో అక్రమ నిర్మాణం చేస్తున్నారని ఆరోపించారు. కోవ్వూరు డిస్ట్రిక్ట్ కోర్టులో ఎ.ఎస్. నెంబరు 19/2017గా నేను కోర్టులో వేసుకున్న ఇంజక్షన్ ఆర్డర్ ను సాకుగా చూపి అవతలి వారు ఆక్రమణకు దిగారని వాళ్లకి ఎటువంటి హక్కు పత్రం లేకుండా నిర్మాణం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను ఏళ్ళతరబడి పంచాయితీకి ఇంటి పన్ను కడుతున్న రశీదులు కూడా తనవద్ద ఉన్నాయని, ఇవన్నీ తెలిసికూడా పంచాయితీ కార్యదర్శి ఎందుకు ఉదాసీనంగా ఉంటున్నారనేది అర్థంకావడంలేదని చంటిబాబు విచారం వ్యక్తం చేస్తున్నారు.తన ఇల్లు పడగొట్టిన వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని చంటిబాబు కోరారు.ఒకే గ్రామంలో వరుసగా భూ వివాదాలు, ఆక్రమణ ఆరోపణలు రావడంతో కోరుమామిడి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు విచారణ జరిపించి ప్రభుత్వ భూమి, వ్యక్తిగత ఆస్తుల రక్షణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# ఇది చంద్రబాబు మరో మోసం

**మాట తప్పి ప్రజలపై మరో "బాదుడే బాదుడు" – తక్షణమే పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి..**
**సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ వెంటనే గద్దె దిగాలి – కూటమి ప్రభుత్వంపై అగ్రహించిన మాజీ ఎంపీ భరత్**
**ఆటోని తాళ్లతో లాగి వినూత్నంగా సబ్ కలెక్టరేట్ వద్ద వైసీపీ వినూత్న నిరసన**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలను మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసం చేశారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి పెట్రోల్ డీజిల్ ధరలను పెంచారని మాజీ ఎంపీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ రేట్ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు వాసంశెట్టి గంగాధర్ రావు సారధ్యంలో వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఆటోని తాళ్లతో లాగుతూ ఈ ప్రభుత్వంలో పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయడం కష్టమేనని నినాదాలు చేస్తూ నిరసన గళాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ఎపిలోనే అత్యధికంగా పెట్రోల్, డీజిల్ ధరలు ఉన్నాయని అన్నారు.ఇది ప్రభుత్వ పాలకుల అసమర్థతకు, దోపిడీకి నిదర్శనంగా ఉందని ఆయన మండిపడ్డారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తుంగలోకి తొక్కి ప్రజల నెత్తిన మరో బాదుడికి శ్రీకారం చుట్టారని అన్నారు.తాజా పెంపుతో రాష్ట్రంలో లీటరు పెట్రోల్ రూ.113.62, లీటర్ డీజిల్ రూ.101.24కు చేరిందన్నారు.రాష్ట్రంలో విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ఎక్కువగా ఉండటంతో, దేశం మొత్తం మీద ఇక్కడే పెట్రోల్, డీజిల్ ధరలు అత్యధికంగా ఉన్నాయని, ఇలాంటి సమయంలో వ్యాట్ తగ్గించి ప్రజల నెత్తిన భారాన్ని తొలగించాలని భరత్ డిమాండ్ చేశారు.పెరిగిన ధరల వల్ల పెట్రోల్‌పై రోజూ రూ.3.29 కోట్లు, డీజిల్‌పై రూ.6 కోట్లు అధిక భారం రాష్ట్రంలో వాహనదారులపై పడుతుందని, పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల అన్ని నిత్య అవసరాల వస్తువుల ధరలు పెరుగుతాయని ఇది పేద మధ్యతరగతి ప్రజలపై పెను భారంగా నిలుస్తుందన్నారు. చంద్రబాబుకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్, ఇతర బాదుడు తగ్గించి, ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎపి హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిళారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పాలన ఎప్పుడు వచ్చినా బాదుడే బాదుడులా ఉంటుందని విమర్శించారు. ఈ ధరలు తగ్గించకపోతే సామాన్యుడి జీవితం కుదేలవుతుందని ఆందోళన వ్యక్తం చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధంగా ప్రజలపై ధరల భారం పెంచడం సరికాదన్నారు. వాసంశెట్టి గంగాధర రావు మాట్లాడుతూ పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల కారణంగా రవాణా రంగం పూర్తి కుదేలవుతుందని, నిత్యావసరాల ధరలు దారుణంగా పెరిగిపోతాయన్నారు. సామాన్యులు ఇప్పటికే కూటమి ప్రభుత్వ పాలనలో ఇబ్బందులు పడుతుంటే మళ్లీ వారిపై పెట్రోల్, డీజిల్ ధరల భారాన్ని వేయడం సమంజసం కాదన్నారు. ఇంధనం పొదుపు చేయాలని నీతులు చెబుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లోకేష్ ముందు వారు పాటించాలని డిమాండ్ చేసారు. ధరలు పెరగకుండా చేస్తామని అధికారంలోకి వచ్చి పాలనలో విఫలమైన కూటమి ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుర్రం గౌతమ, జిల్లా మహిళాధ్యక్షురాలు మార్తి లక్ష్మి, వివిధ విభాగాల నాయకులు మార్గాని సురేష్, మజ్జి అప్పారావు, సప్పా ఆదినారాయణ, బిల్డర్ చిన్న, కాటం రజనీకాంత్, రొక్కం త్రినాధ్, మార్తి నాగేశ్వరరావు, హసీనా, షేక్ నిజామ్, బూడిద శరత్‌కుమార్, అమీర్ పాషా, సుందర్ సింగ్, నల్లా రామాంజనేయులు, రేగుళ్ల నాని, అనంతలక్ష్మి, కృష్ణవేణి, మార్గాని రాము, ఆరే చిన్ని, ఎస్.కె షరీఫ్, ఆరిఫుల్లా ఖాన్, కాటం సంజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సబ్ కలెక్టరేట్‌లో అధికారులకు వినతి పత్రం అందచేసారు.

### మృతుడు రాజువర్మ కుటుంబాన్ని

# పరామర్శించిన బత్తుల

**ప్రభుత్వ, పార్టీ పార్టీపరంగా అన్నివిధాల ఆదుకుంటాం**




**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన నొక్కి రాజువర్మను మట్టి మాఫియా రిప్పర్ ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమైన రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. సోమవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో బలరామకృష్ణ, రాజువర్మ మృతదేహాన్ని సందర్శించి, పోస్టుమార్టం కార్యక్రమం త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం నరసాపురంలోని మృతిని స్వగృహానికి విచ్చేసి, కన్నీరు మున్నేరుగా విలపిస్తున్న మృతిని తల్లిదండ్రులను ఓదార్చారు. తమ కుమారుడిని కోల్పోవడం చాలా బాధాకరమని, భవిష్యత్తులో ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా చూస్తానన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా, పార్టీపరంగా అన్ని విధాల ఆదుకుంటామని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### చరిత్ర పరిశోధకులు, సాహితీవేత్త

# వైఎస్ నరసింహారావు సేవలు స్ఫూర్తిదాయకం

**అసదుల్లా అహ్మద్ నివాళి**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్ర కేసరి యువజన సమితి, విద్యా సంస్థల వ్యవస్థాపకులు, చరిత్ర పరిశోధకులు, సాహితీవేత్త వై.యస్.నరసింహారావు 4వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక జేఎన్ రోడ్డులోని ఆంధ్ర కేసరి డిగ్రీ కళాశాల ఆవరణలో ఆ కళాశాల మాజీ చైర్మన్ అసదుల్లాఅహ్మద్ ఆధ్వర్యంలో వైఎస్ నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళు లర్పించారు. వారితో పాటు వారి తుది శ్వాస వరకు సేవలందించిన మరియమ్మ కుటుంబ సభ్యులు, ఛాంబర్ డైరెక్టర్ ఆలం తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసదుల్లా అహ్మద్ మాట్లాడుతూ వైఎస్ నరసింహారావు సాహితీ వేత్తగా, సమాజ సేవకులుగా ఆదర్శ వంతంగా జీవించారని ప్రస్తుతించారు. చరిత్ర పరిశోధన ద్వారా నరసింహారావు ఎన్నో గొప్ప విషయాలను ప్రకటించారని గుర్తు చేశారు.నృసింహోపనిషత్ వంటి పుస్తకాలు వారిలోని పరిశోధన పటిమకు నిదర్శనంగా నిలుస్తాయని గుర్తు చేశారు. టంగుటూరి ప్రకాశంపంతులు,వీరేశలింగం వంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని సమాజ హితం కోసం కృషి చేశారని కొనియాడారు. నరసింహారావు తుది జీవితం ఆంధ్ర కేసరి విద్యాలయాల్లోనే గడిచిందని గుర్తుచేశారు. నరసింహారావుకు సేవలు అందించిన మరియమ్మ కుటుంబాన్ని ఈ సందర్భంగా అభినందించారు.

### రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు

# అండగా కుడుపూడి సత్తిబాబు

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదంలో ఒక ఎస్సీ మాదిగ సోదరుడు మరియు నలుగురు శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన వారు మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్, కాకినాడ రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ కుడుపూడి సత్తిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, వ్యక్తిగతంగా ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న మరో శెట్టిబలిజ మహిళ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ విషాద ఘటన ప్రతి ఒక్కరినీ కలచివేసిందని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జిల్లా కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్‌గా కాట్రగడ్డ రవీంద్ర

**బీజేపీని మరింత బలోపేతం చేయడానికి పనిచేస్తా**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్‌గా కాట్రగడ్డ రవీంద్ర, కో కన్వీనర్‌గా బొమ్ముల సతీష్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర నియమాక ఉత్తర్వులు జారీచేసారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి,ఎమ్మెల్సీ సోమువీర్రాజు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, ఇతర బీజేపీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. "పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, సామాన్య ప్రజల సేవలో, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా తెలియజేసారు. పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతీ కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములుగా చేసి వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా కృషిచేస్తానని రవీంద్ర తెలిపారు.




నా ఫస్ట్ క్రష్ అతడే.. ఇప్పటికీ నాకు

# మంచి స్నేహితుడిగా ఉన్నాడు.. హీరోయిన్ కాజల్..



టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ శాబ్దానికి పైగా సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా తన హవా కొనసాగించారు. కెరీర్‌లో దాదాపు అందరు అగ్ర హీరోల సరసన నటించి మెప్పించిన కాజల్, పెళ్లి తర్వాత కూడా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ సరైన ఛాన్స్ కోసం వెయిట్ చేస్తుంది. తాజాగా ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరలవుతున్నాయి. గ్లామర్ ఫీల్డ్‌లో హీరోయిన్ల వ్యక్తిగత జీవితాలు, వారి ప్రేమాయణాలు, రిలేషన్ షిప్స్ గురించి ఎప్పుడూ ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంటుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్లు సీరియస్ రిలేషన్‌షిప్‌లలో ఎందుకు ఉండలేరు అనే విషయంపై కాజల్ అగర్వాల్ ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "సాధారణంగా చాలామంది హీరోయిన్లు తమకు క్రషెస్ ఉన్నాయని చెబుతారు కానీ, ఎలాంటి సీరియస్ రిలేషన్ షిప్‌లో లేమని, బాయ్‌ఫ్రెండ్స్ ఎవరూ లేరని అంటుంటారు. దీనిపై మీ అభిప్రాయం ఏంటి?" అని యాంకర్ అడిగారు. కాజల్ మాట్లాడుతూ.. "ఇది ఒక్కొక్కరి వ్యక్తిగత నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. కానీ ఒక హీరోయిన్‌గా నాకూ ఆ పరిస్థితి ఏంటో అర్థమవుతుంది. హీరోయిన్లు ప్రస్తుతం ఎలాంటి సీరియస్ రిలేషన్‌షిప్‌లలో ఉండకపోవడానికి గల ప్రధాన కారణం సమయం లేకపోవడమే. అసలు సమయం దొరకదు. నిరంతరం షూటింగ్‌లు, ప్రయాణాలు, ప్రమోషన్లతో లైఫ్ చాలా బిజీగా సాగుతుంది. అలాంటి షెడ్యూల్స్ మధ్య ఒక బంధానికి ఇవ్వాల్సిన సమయాన్ని కేటాయించడం చాలా కష్టం" అని కాజల్ స్పష్టం చేశారు. తన వ్యక్తిగత జీవితంలో ఉన్న క్రషెస్ గురించి కూడా కాజల్ సరదాగా ఓపెన్ అయ్యారు. "నాకు కూడా క్రషెస్ ఉన్నాయి. నిజం చెప్పాలంటే, ఎదుగుతున్న వయసులో క్రషెస్ ఉండటం చాలా సహజమైన విషయం. నా కాలేజీ రోజుల్లో నాకు కూడా క్రషెస్ ఉండేవి. అయితే వారంతా ఇప్పటికీ నాకు చాలా మంచి స్నేహితులుగా కొనసాగుతున్నారు" అని నవ్వుతూ చెప్పారు. కాలేజీలో తనకు క్రష్ ఉందని... ఇప్పటికీ తను స్నేహితుడిగా ఉన్నాడని చెప్పుకొచ్చింది. కాజల్ చెప్పిన విషయాలు సినీ ఇండస్ట్రీలోని నటీనటుల లైఫ్‌స్టైల్‌ను ప్రతిబింబిస్తున్నాయి. ఎంత గ్లామర్ ప్రపంచంలో ఉన్నప్పటికీ, నిరంతర శ్రమ, సమయాభావం వల్ల వారు తమ వ్యక్తిగత జీవితాన్ని ఎంతలా త్యాగం చేయాల్సి వస్తుందో కాజల్ మాటల ద్వారా స్పష్టమవుతోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ షార్ట్ వీడియో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. లక్ష్మీ కళ్యాణం, చందమామ చిత్రాలతో టాలీవుడ్‌కి పరిచయమైన కాజల్.. ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'మగధీర' చిత్రంతో ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసి ఓవర్‌నైట్ స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. దశాబ్ద కాలానికి పైగా స్టార్ హీరోయిన్‌గా రాణించిన కాజల్.. చిరంజీవి, పవన్ కళ్యాణ్, మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్, అల్లు అర్జున్ వంటి టాలీవుడ్ టాప్ స్టార్స్ అందరి సరసన నటించి మెప్పించింది. తెలుగుతో పాటు తమిళంలో (తుపాకీ, మెర్సల్ వంటి హిట్ చిత్రాలు), బాలీవుడ్‌లో (సింగం, స్పెషల్ 26) కూడా నటించి గుర్తింపు తెచ్చుకుంది. 2020లో ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ కిచ్లూను కాజల్ వివాహం చేసుకుంది.

# పెద్ది సెన్సార్ టాక్..! థియేటర్స్ తగలబడిపోవడమే..



మెగా ఫ్యాన్స్, టాలీవుడ్ మూవీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పెద్ది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ పెద్ది. ఈ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. గేమ్ ఛేంజర్ లాంటి డిస్సప్పాయింట్ సినిమా తర్వాత చరణ్ చేస్తున్న సినిమా కావడంతో ఈ సినిమా పై భారీ అంచనాలు పెట్టుకున్నారు ఫ్యాన్స్. అంతేకాదు బుచ్చిబాబు దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుండటంతో ఆ అంచనాలు తారా స్థాయికి చేరాయి. ఉప్పెన లాంటి లవ్ స్టోరీతో వందకోట్లకు పైగా రాబట్టిన బుచ్చిబాబు.. ఇప్పుడు పెద్ది సినిమాతో బాక్సాఫీస్ ను ఎలా షేక్ చేస్తాడా అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా జూన్ 4న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే ఈ సినిమా నుంచి ట్రైలర్ ను నేడు విడుదల చేయనున్నారు. ఈ సినిమా ట్రైలర్ కోసం మెగా ఫ్యాన్స్ కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. ఈ రోజు (18న ) ట్రైలర్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు మేకర్స్. ఈ సినిమాలో చరణ్ కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తుంది. అలాగే శివరాజ్ కుమార్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అదేవిధంగా మరికొంతమంది స్టార్ నటులు కూడా ఈ సినిమాలో నటిస్తున్నారని తెలుస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్ పోస్టర్, సాంగ్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా పెద్ది సినిమానా సెన్సార్ పూర్తి చేసుకుందని తెలుస్తుంది. కాగా పెద్ది సినిమా రన్ టైం ఏకంగా 3 గంటల 9 నిముషాలు ఉందని తెలుస్తుంది. ఏకంగా ఈ సినిమా ఏకంగా 189 నిమిషాల రన్ టైం తో సాగనుంది. అలాగే గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన పెద్ది సినిమాలో ఎమోషన్స్, యాక్షన్ సీన్స్ సినిమాకే హైలెట్ గా ఉండనున్నాయట.. ముఖ్యంగా చరణ్ తన నటనతో ప్రేక్షకులను కట్టిపడేయడం ఖాయం అంటున్నారు. విజయనగరం యాసలో చరణ్ చెప్పే డైలాగ్స్, ఆయన ఊర మాస్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని తెలుస్తుంది. ముఖ్యంగా క్రికెట్, రెజ్లింగ్ సీన్స్ ముఖ్యంగా ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పిస్తాని అంటున్నారు. మరి ఈ సినిమా బాక్సాఫీస్‌ను ఎలా షేక్ చేస్తుందో చూడాలి.

# ఎస్‌ఆర్‌హెచ్‌తో మ్యాచ్‌కి మహీ రెడీ..

## చెపాక్‌లో చివరి పోరుకు క్లీన్ షేవ్ లుక్‌తో ఎంట్రీ



చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఎంఎస్ ధోనీ సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే మ్యాచ్‌లో బరిలోకి దిగబోతున్నారు. క్లీన్ షేవ్ లుక్‌తో ధోనీ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్న వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. తాజాగా బయటకు వచ్చిన కొన్ని హింట్స్ చూస్తుంటే ధోనీ ఎంట్రీ పక్కా అని అర్థమవుతోంది. చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆ క్షణం రానే వచ్చింది. ఐపీఎల్ 2026 సీజన్ మొదలైనప్పటి నుంచి గాయం కారణంగా, కొన్ని వ్యూహాత్మక కారణాల వల్ల బెంచ్‌కే పరిమితమైన తలా ఎంఎస్ ధోనీ, సోమవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే కీలక మ్యాచ్‌లో బరిలోకి దిగడం దాదాపు ఖాయమైంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడని ధోనీ, తన హోమ్ గ్రౌండ్ అయిన చెపాక్ స్టేడియంలో చివరి హోమ్ గేమ్ ఆడబోతున్నాడనే వార్త సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తాజాగా బయటకు వచ్చిన కొన్ని హింట్స్ చూస్తుంటే ధోనీ ఎంట్రీ పక్కా అని అర్థమవుతోంది. ఆదివారం ధోనీ తన హోటల్ నుంచి ప్రాక్టీస్ సెషన్‌కు బయలుదేరుతున్న సమయంలో కెమెరా కంటికి చిక్కాడు. మునుపటిలా క్లీన్ షేవ్ లుక్‌తో, ఎంతో కాన్ఫిడెంట్‌గా కనిపిస్తున్న ధోనీ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఆ తర్వాత నెట్స్‌లో ధోనీ బ్యాటింగ్ చేస్తున్న ఫోటోలను స్టార్ స్పోర్ట్స్ విడుదల చేసింది. బంతిని ఎంతో క్లీన్‌గా హిట్ చేస్తూ ధోనీ పాత రోజులను గుర్తుచేశాడు. గత కొద్ది రోజులుగా ఫుట్‌బాల్ ఆడుతూ తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్న ధోనీ, ఇప్పుడు ఎస్‌ఆర్‌హెచ్ బౌలర్లను ఎదుర్కోవడానికి సర్వ సిద్ధంగా ఉన్నాడు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో చెన్నై సూపర్ కింగ్స్ పరిస్థితి అంత ఆశాజనకంగా లేదు. 12 మ్యాచుల్లో 12 పాయింట్లతో ఆరో స్థానంలో ఉన్న సీఎస్‌కేకు, మిగిలిన రెండు మ్యాచుల్లో విజయం అత్యవసరం. ఇలాంటి డూ ఆర్ డై సిట్యుయేషన్‌లో ధోనీ లాంటి అనుభవజ్ఞుడు జట్టులో ఉంటే అది టీమ్ నైతిక బలాన్ని అమాంతం పెంచుతుంది. కేవలం బ్యాటర్‌గానే కాకుండా, గ్రౌండ్‌లో ధోనీ ఇచ్చే సలహాలు, సూచనలు ఎస్‌ఆర్‌హెచ్ లాంటి బలమైన జట్టును అడ్డుకోవడానికి ఎంతో కీలకం కానున్నాయి.




# ధోనీ, కోహ్లీ సరసన అరుదైన రికార్డు..

## పంజాబ్ కింగ్స్ సారథి సరికొత్త చరిత్ర



పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ ఐపీఎల్‌లో 100 మ్యాచ్‌లకు నాయకత్వం వహించిన ఐదో ఆటగాడిగా అరుదైన రికార్డు సృష్టించారు. ధోనీ, రోహిత్, కోహ్లీ సరసన అయ్యర్ చేరారు. 31 ఏళ్ల వయసులోనే అయ్యర్ ఈ రేంజ్ రికార్డు అందుకోవడం విశేషం. భారత క్రికెట్ స్టార్, పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ ఐపీఎల్ చరిత్రలో ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నారు. ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో టాస్ వేయడానికి మైదానంలోకి అడుగుపెట్టగానే, అయ్యర్ ఒక ప్రత్యేకమైన క్లబ్‌లో సభ్యుడయ్యారు. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా 100 మ్యాచ్‌లకు నాయకత్వం వహించిన ఐదో ఆటగాడిగా ఆయన రికార్డు సృష్టించారు. ఇప్పటివరకు ఈ ఘనత కేవలం ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, గౌతమ్ గంభీర్ వంటి దిగ్గజాలకు మాత్రమే సాధ్యమైంది. 31 ఏళ్ల వయసులోనే అయ్యర్ ఈ రేంజ్ రికార్డు అందుకోవడం విశేషం. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీ ప్రయాణం 2018లో ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్)తో మొదలైంది. గౌతమ్ గంభీర్ మధ్యలో తప్పుకోవడంతో పగ్గాలు అందుకున్న అయ్యర్, అతి తక్కువ కాలంలోనే ఆ జట్టు దశను మార్చేశారు. 2019లో ఢిల్లీని ప్లేఆఫ్స్‌కు, 2020లో తొలిసారి ఫైనల్‌కు తీసుకెళ్లి తన సత్తా చాటారు. ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టి, 2024లో ఆ జట్టుకు మూడో ఐపీఎల్ టైటిల్‌ను అందించి చాంపియన్‌గా నిలిచారు. తాజాగా 2025 వేలంలో రూ.26.75 కోట్లతో పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకున్న ఈ కెప్టెన్ పంజాబ్‌ను 11 ఏళ్ల తర్వాత ప్లేఆఫ్స్‌కు చేర్చి తన విలువ ఏంటో నిరూపించుకున్నారు. ఐపీఎల్ కెప్టెన్ల జాబితాలో ఎంఎస్ ధోనీ 235 మ్యాచ్‌లతో అగ్రస్థానంలో ఉండగా, రోహిత్ శర్మ (158), విరాట్ కోహ్లీ (143), గౌతమ్ గంభీర్ (129) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇప్పుడు 100వ మ్యాచ్ పూర్తి చేసుకున్న అయ్యర్ వీరి సరసన చేరారు. ఈ 100 మ్యాచ్‌లలో అయ్యర్ 54 విజయాలు సాధించి మంచి విన్నింగ్ పర్సంటేజీని కొనసాగిస్తున్నారు. ధోనీ, రోహిత్ ఐదేసి టైటిల్స్ గెలవగా, గంభీర్ రెండు, అయ్యర్ ఒక టైటిల్ గెలిచారు. విరాట్ కోహ్లీకి మాత్రం కెప్టెన్‌గా టైటిల్ దక్కలేదు. టాస్ గెలిచిన సమయంలో ఈ రికార్డు గురించి స్పందిస్తూ.. "నాకు ఈ విషయం తెలియదు, కానీ 100వ మ్యాచ్‌లో కెప్టెన్‌గా గెలవడం గొప్ప అవకాశంగా భావిస్తున్నాను" అని అయ్యర్ సంతోషం వ్యక్తం చేశారు. ధర్మశాల వేదికగా జరిగిన ఈ పోరులో ఆర్సీబీ బ్యాటర్లు విరుచుకుపడ్డారు. విరాట్ కోహ్లీ (58) తన ఫామ్‌ను కొనసాగించగా, వెంకటేష్ అయ్యర్ (73 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. వీరికి తోడు టిమ్ డేవిడ్ చివర్లో మెరుపులు మెరిపించడంతో ఆర్సీబీ 222 పరుగుల భారీ స్కోరు సాధించింది. పంజాబ్ బౌలర్లలో హర్షల్ పటేల్ వికెట్లు తీసినా పరుగులు ధారాళంగా సమర్పించుకున్నారు. ప్లేఆఫ్స్ రేసులో ఉన్న పంజాబ్‌కు ఈ మ్యాచ్ ఎంతో కీలకంగా మారింది. శ్రేయాస్ అయ్యర్ తన 100వ మ్యాచ్‌ను గుర్తుండిపోయే విజయంతో ముగిస్తారా లేదా అన్నది అభిమానుల్లో ఉత్కంఠ రేపుతోంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com